


# విజయభాను





విశాఖపట్నం, బుధవారం 23-12-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 89 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# పల్లెల్లోకి డాక్టర్లు.. సరికొత్త వ్యవస్థ

## కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఆస్పత్రుల్లో నాడు-నేడుపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



తాడేపల్లి: కోవిడ్ సెకండ్‌వేవ్ వస్తోందన్న సమాచారం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో 'ఆస్పత్రుల్లో నాడు-నేడు'పై సీఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, బ్రిటన్ సహా కొన్ని దేశాల్లో ఆంక్షలను విధించారని.. ఈ పరిణామాలను పరిగణలోకి తీసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. సూపర్ స్పెషాల్టీ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు.

వ్యాక్సిన్ ఇవ్వడానికి ప్రస్తుతం ఉన్న సదుపాయాలపై సీఎం సమీక్షించారు. రాష్ట్రంలో ఉన్న సదుపాయాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వ్యాక్సిన్ నిల్వ, పంపిణీకి ఇప్పుడున్న సదుపాయాలపై వివరాలు అందించారు. వ్యాక్సిన్‌పై కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని.. వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన మొదటి 2 నెలల్లోనే అందరికీ వ్యాక్సిన్లు ఇచ్చే సామర్థ్యం, సిబ్బంది ప్రభుత్వానికి ఉన్నారని అధికారులు వెల్లడించారు.

మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వ్యాక్సిన్లు, అవి పనిచేస్తున్న తీరుపై బ్రిటన్ లాంటి దేశాల్లో పరిణామాలపై దృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు అవగాహన, శిక్షణ కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో వ్యాక్సిన్‌ను నిల్వచేసే స్థాయికి వెళ్లేలా ప్రయత్నాలు, ఆలోచనలు చేయాలని సీఎం సూచించారు. దీనికి ఎలాంటి మౌలిక వసతులు కావాలన్న దానిపై కూడా ఆలోచనలు చేయాలని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

గ్రామాల్లోకి డాక్టర్లు వచ్చి వైద్యం చేసేలా చూడాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. "ప్రతి మండలంలో కనీసం రెండు పీహెచ్‌సీలు ఉండేలా చూడాలి. అంచనాగా ప్రతి పీహెచ్‌సీల్లో కనీసం ఇద్దరు చొప్పున నలుగురు డాక్టర్లు ఉన్నారనుకుంటే.... ప్రతి డాక్టర్‌కు కొన్ని గ్రామాలను కేటాయించాలి. ప్రతి నెలకు రెండు సార్లు డాక్టర్ తనకు నిర్దేశించిన అదే గ్రామాలకు వెళ్లాలి. దీంతో గ్రామాల్లో ప్రజలకు, వారి ఆరోగ్య పరిస్థితుల మీద డాక్టర్‌కు అవగాహన ఏర్పడుతుంది. ఎలాంటి వ్యాధులతో బాధపడుతున్నారన్నదానిపైన కూడా వైద్యుడికి అవగాహన వస్తుంది. వైద్యుడు ఆయా గ్రామాలకు వెళ్తున్నప్పుడు ఆరోగ్య మిత్ర, ఆశావర్కర్‌లు డాక్టర్‌తో ఉంటారు. 104 వాహనాల ద్వారా వారికి చికిత్స అందించడం సులభం అవుతుంది. హెూం విజిట్స్ కూడా చేయాలి. అవసరం అనుకుంటే 104లనుకూడా పెంచుకోవాలి.

డాక్టర్ సేవలు అందించడానికి విలేజ్ క్లినిక్ కూడా వేదికగా ఉంటుంది. కొంతకాలానికి పేషెంట్ల ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్‌కు పూర్తి అవగాహన ఏర్పడుతుంది.దీంతో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వస్తుంది. వైద్యం చేయడం సులభమవుతుంది. దీని కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఉదారంగానే ఉండాలి.

ప్రజలకు చికిత్స అందించడానికి కూడా, అవసరమైన మందులు సమకూర్చడానికి ఇవన్నీ కూడా ఉపయోగపడతాయి. పేషెంట్ల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆరోగ్యకార్డుల్లో నమోదుకూ అవకాశం ఏర్పడుతుంది. మెరుగైన వైద్యం కోసం సరైన ఆస్పత్రికి వారు రిఫరెల్ చేయగలుగుతారు. ఈ వ్యవస్థ కోసం తగిన చర్యలు తీసుకోవాలి. దీనివల్ల ఆరోగ్య సేవలు సక్రమంగా అందుతాయి. అవసరమనుకున్న చోట మండలానికి రెండో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలి. దీనిపై పూర్తిస్థాయిలో కార్యాచరణ సిద్ధంచేసుకోవాలి. ఈ వ్యవస్థను ఎప్పటినుంచి అందుబాటులోకి తీసుకు వస్తారన్న దానిపై తేదీని కూడా

తరువాయి 2లో..

## భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

# వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం

**జిల్లాలో భూమి - మా హామీ కార్యక్రమం భీమిలి లో ప్రారంభించిన**

**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు,**

**రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్**



భీమునిపట్నం: మంగళవారం నాడు భీమునిపట్నం మండలం రామయోగి అగ్రహారం గ్రామంలో మీ భూమి- మా హామీ కార్యక్రమం ప్రారంభమైంది. తొలుత గ్రామ భూముల వివరాలు పరిశీలించి, డ్రోన్ లచే భూములు సర్వే చేయడాన్ని ప్రారంభించి, సర్వే హద్దు రాయిని భూమిలో పాతారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న భూ హక్కు మరియు భూరక్ష పథకం లో భూముల సర్వే చేయడం వలన భవిష్యత్తులో ఎవరి భూములు ఆక్రమణకు గురి కావని తెలిపారు. కులం, మతం, వర్గ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు.అవినీతి రహిత పాలన నందిస్తూ దేశంలో ఉత్తమ ముఖ్యమంత్రి గా 4వ స్థానంలో నిలిచారని అన్నారు. త్వరలో 30 లక్షల ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి సచివాలయ వ్యవస్థ ను నెలకొల్పినట్లు తెలిపారు. భౌగోళిక వారసత్వ సంపద అయిన ఎర్రమట్టి దిబ్బలు సంరక్షిస్తామని

తరువాయి 2లో..

# ఏపీ కొత్త సీఎస్‌గా ఆదిత్యానాథ్‌దాస్

## ఈనెల 31న సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఆదిత్యనాథ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా ఆదిత్యనాథ్ దాస్ నియమితులయ్యారు. ఈనెల 31న సీఎస్‌గా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని పదవీ కాలం ఈనెల 31తో ముగియనున్న నేపథ్యంలో ఆమె స్థానంలో ఆదిత్యానాథ్ దాస్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. పదవీకాలం పూర్తి అనంతరం ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ అడ్వైజర్‌గా నీలం సాహ్ని విధులు నిర్వర్తించనున్నారు. ప్రధాన కార్యదర్శితో పాటు మరికొన్ని స్థానాల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ జలవన రులశాఖ కార్యదర్శిగా శ్యామలరావు, పురపాలకశాఖ కార్యదర్శిగా వై.శ్రీలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శిగా కె.సునీతను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఉత్తర్వలు జారీచేసింది.

# తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని తితిదే వైభవంగా నిర్వహించింది. ఈ నెల 25న వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. వేకువజామున సుప్రభాతం, అర్చన సేవల అనంతరం శ్రీవారి మూలవిరాట్టును అర్చకులు పట్టు వస్త్రంతో కప్పివేశారు. నాముకోపు, శ్రీ చుర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్ర జలంతో ప్రదక్షిణగా వెళ్లి ఈ కార్యక్రమాన్ని ఆరంభించారు. ఆనందనిలయం, బంగారువాకిలితో పాటు శ్రీవారి ఆలయంలోని ఉపదేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పూజా సామగ్రి తదితర వస్తువులను శుభ్రపరిచారు. స్వామివారికి నైవేద్యం సమర్పించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.

# ఏసుక్రీస్తు మార్గం క్షమాగుణంతో అందరూ నడవాలి

## పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

**- చిల్డ్రన్ ఎరినాలో క్రైస్తవ మతపెద్దల ప్రార్థనలు, వాక్యములతో ఘనంగా క్రిస్టమస్ హైటీ**




విశాఖపట్నం : జీసస్ క్రీస్తు బోధించిన క్షమ, ప్రేమ, సేవలను ప్రతిఒక్కరూ అలవరచుకోవాలని పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం వియమ్ఆర్ డిఏ చిల్డ్రన్ థియేటర్ లో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన క్రిస్టమస్ హైటీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అథితిగా హాజరయ్యారు. క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవులు ఆచరణీయ మార్గాలను చూపేదే మతమని పేర్కొన్నారు. ప్రతీ మార్గంలో మంచి, చెడులు వుంటాయని, మతంలో మాత్రం చెడు వుండదన్నారు. ప్రజా సేవలో మొదటి స్థానం సంపాదించిన ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే 4వ అత్యుత్తమ ముఖ్యమంత్రిగా చిన్నవయసులోనే పేరుపొందారన్నారు. తక్కువ కాలంలోనే రాష్ట్రంలోని కోటి 50 లక్షల మందికి రూ.75 వేల కోట్ల సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత దక్కించుకున్నారని తెలిపారు. "నా కులం మానవత్వం - నా మతం ఇచ్చిన మాట నిలుపుకోవడం" అని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. క్షమ, సమానత్వం, సహాయం క్రైస్తవ మతంలో వున్నాయని, పూజలు, ప్రార్థనల కన్నా తోడివారికి సహాయం చేయడమే దేవునికి ఇష్టమని తెలిపారు. ముఖ్యమంత్రి అధికారంలోనికి వచ్చిన తరువాత మైనారిటీలకు అనేక

తరువాయి 2లో..




# జిల్లాలో సమగ్ర భూ సర్వే 2020 ప్రారంభం





శ్రీకాకుళం : వివాద రహిత భూమిని ఆవిష్కరించడమే మీ భూమి మా హామీ ఆశయమని రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. వై.యస్.ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం భూముల సమగ్ర సర్వే 2020 మీ భూమి - మా హామీ కార్యక్రమంను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ సొంత మండలం, పొలాకి మండలం కొండ లక్కివలస గ్రామంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం మంగళవారం ప్రారంభించారు. కొండలక్కివలస గ్రామంలో 314 ఎకరాల భూమి, 205 మంది రైతులు ఉన్నారు. 169 ఎకరాలు జిరాయితి భూమి కాగా, 145 ఎకరాలు ప్రభుత్వ భూమిగా ఉంది. వివాదాలు లేకుండా భూమి ఉండాలని రైతులు కోరుకుంటు న్నారని స్పీకర్ అన్నారు. వివాదాలు ఉంటే రైతుకు వేదన ఉంటుందని చెప్పారు. రైతు వేదన తీర్చుటకు ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. మూడు దశలుగా జరుగుతుందని అందరూ సహకరించాలని కోరారు. సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో రీ సర్వే కార్యక్రమం ను ప్రభుత్వం చేపడుతుందన అన్నారు. రాష్ట్రంలో 4,500 బృందాలు పనిచేస్తాయని చెప్పారు. 17 వేల గ్రామాల్లో 2.62 కోట్ల ఎకరాల్లో రీ సర్వే రాష్ట్రంలో జరుగుతుందని స్పీకర్ తెలిపారు. జిల్లాలో సమర్ధవంతమైన అధికార యంత్రాంగం ఉందని, రీ సర్వే విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 13375 గ్రామాల్లో 40 లక్షల ప్రభుత్వ ఆస్తులు ఉన్నాయని,110 పట్టణ ప్రాంతాల్లో 10 లక్షల ఆస్తులు ఉన్నాయని వాటిని రీ సర్వేలో గుర్తించడం జరుగుతుందని వివరించారు. అస్తవ్యస్తంగా ఉన్న రికార్డులను సక్రమంగా చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ సచివాలయంలో భూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రభుత్వానికి ఒక లక్ష్యం ఉందని స్పీకర్ పేర్కొన్నారు. రీ సర్వే పక్కాగా జరుగుతుందని ఆయన చెప్పారు. రీ సర్వే కార్యక్రమం దేశానికే మార్గదర్శనం చేస్తుందని, తలమానికంగా ఉంటుందని ఆయన అన్నారు. మీ ఆస్తికి రక్షణ, హక్కు ఈ కార్యక్రమం కల్పిస్తుందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 50 శాతం భూ వివాదాలకు సంబంధించిన సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఆంగ్లేయులు వంద సంవత్సరాలు క్రితం సర్వే చేశారని, 60 సంవత్సరాలు క్రితం రీ సర్వే చేశారని చెప్పారు. ప్రస్తుత రీ సర్వే వలన 95 శాతం మందికి మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. సంవత్సరానికి మూడో వంతు గ్రామాల్లో సర్వే జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యక్రమంను చేపడుతుందని, రైతులు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. మీ భూమి మా హామీ అంటూ ప్రభుత్వం భరోసా ఇస్తుందని కలెక్టర్ అన్నారు. రీ సర్వే అనంతరం గ్రామ సచివాలయంలోనే రిజిస్ట్రేషన్ చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. గ్రామ భవిష్యత్తు దృష్ట్యా ప్రజలు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రయోగాత్మకంగా కొండ లక్కివలస గ్రామంలో చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో సంవత్సర కాలంలో 621 గ్రామాల్లో రీ సర్వే చేస్తామని అన్నారు. రైతులు సహకరించాలని కోరారు. భూ వివాదాలు నివారణకు ఒక బృందం ఉంటుందని, వెంటనే పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ జరుగుతుందని చెప్పారు. గ్రామాల్లో సరిహద్దు నిర్ణయంతో సహా ప్రభుత్వ భూమి, ఇతర భూములు గుర్తింపు చేసి డిజిటల్ పత్రాలు జారీ చేస్తామని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి మాట్లాడుతూ రైతు వివరాలు రెవెన్యూ రికార్డులలో సక్రమంగా నమోదు కావాలని అన్నారు. రైతు వద్ద హక్కు పత్రాలు ఉండాలని ఆయన పేర్కొన్నారు. పెద్ద కార్యక్రమమని, ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో అర్హత కలిగిన సర్వేయర్లు ఉన్నారని పేర్కొన్నారు. సర్వే జరగడం వలన రైతులకు పూర్తి రక్షణ ఉంటుందని ఆయన చెప్పారు. భూ వివాదాలు లేకపోవడంతో భూముల విలువ పెరుగుతుందని, అదనంగా భూమి సాగులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఐ.కిషోర్, సర్వే సహాయ సంచాలకులు కె.ప్రభాకర్, మాజీ కేంద్ర మంత్రి డా.కిల్లి కృపారాణి, జిల్లా వ్యవసాయ సలహా సంఘం ఛైర్మన్ కరిమి రాజేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ కంది కృష్ణా రావు, స్థానిక నాయకులు డా.ధర్మాన క్రిష్ణ చైతన్య, తమ్మినేని భూషణం, తహసీల్దార్లు శ్రీనివాసరావు, సింహాచలం, ప్రవల్లిక., ఎం.పి.డి.ఓ రాధాకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలలకు ఆయమ్మ సేవలు ఆదర్శప్రాయం

### మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కోలా గురువులు

విశాఖపట్నం : గత పదిహేడు ఏళ్లుగా ఎం వి పి కోలనీ వాసవాని పాలెం లోని ప్రభుత్వ మత్స్యకార ప్రాథమిక పాఠశాలలో ఆయాగా వి.నాగమణి బాలలకు అందించిన సేవలు సమాజం మరువలేనివని రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ కోలా గురువులు అన్నారు. పదవీ విరమణ చేయనున్న ఆయమ్మ నాగమణి అభినందన సభను పాఠశాల ప్రాంగణంలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్)విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈ కార్యక్రమానికి సీఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం అధ్యక్షత వహించారు

ఈ కార్ర్యమానికి అతిథులుగా రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ కోలా గురువులు,కార్పొరేషన్ డైరెక్టర్ పేర్ల విజయచందర్,మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ పొన్నాడ లక్ష్మణ రావు,సీఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం,పాఠశాల ప్రధానోపాధ్యాయని సత్యవాణి,పాఠశాల ఎక్స్ అఫీషియో సభ్యుడు పేర్ల భాస్కర రావు లు నాగమణికి శాలువాలు కప్పి పుష్పమాలలు వేసి వేసి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు, ఆమె సేవలను ప్రశంసించారు

ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీఎఫ్) ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణతో పాటు బాలలకు అకుంఠిత దీక్షతో సేవలందిస్తున్న నాగమణి లాంటి మాతృమూర్తి ఉద్యోగి సేవలను గుర్తించి ఘనంగా సత్కరించి ఆమెలో నూతనోత్సాహాన్ని నింపారన్నారు,దీనిని సమాజంలో అందరూ ఆదర్శప్రాయంగా తీసుకోవాలని సూచించారు,

మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.లక్ష్మణ రావు మాట్లాడుతూ సమాజంలో పెద్దవారిని అందరు గౌరవిస్తారని,ఆయమ్మ నాగమణి లాంటి చిన్న స్థాయి ఉద్యోగి సేవలను గుర్తించి ఘనంగా సత్కరించి ఆమె సేవలు కలకాలం నిలిచిపోయేలా సత్కార సభను ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు, విద్యార్థులు, ఉద్యోగి మధ్య ప్రేమ,ఆప్యాయతలను ఆమెతో పాటు పాఠశాల విద్యార్థులకు చేరువచేసిన సీఆర్పీఎఫ్ నగర కమిటీని ప్రశంసిస్తున్నామని అన్నారు.

సీఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ బాలల హక్కులు వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటామన్నారు, తమ ఫోరం దత్తత పాఠశాలగా భావించే ఈ పాఠశాలలో ఆయమ్మ నాగమణి సేవలు కొన్నేళ్లుగా మొత్తం బాలల ప్రపంచం అబ్బుర పరిచేవిగా ఉండడం,ఆమె పదవీ విరమణ సమయంలో ఆమెను ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం ఆనందంగా ఉందన్నారు,

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సత్యవాణి,పేర్ల భాస్కరరావు, సీఆర్పీఎఫ్ నగర కార్యదర్శులు పి.శేఖర్, కరుణాకర్, చిన్నతల్లి,ఉపాధ్యాయులు గాయిత్రి, వార్డ్ సచివాలయం కార్యదర్శులు బి.ఎన్.సి.దేవి .కె.జె.అమృత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కుసుమ హరనాథ నామ ప్రచార సంస్థకు

### గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త యమ్.వి.రాజశేఖర్



విశాఖపట్నం : మహా నగర విశాఖ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన శ్రీ కుసుమ హరనాథ నామ ప్రచార సంస్థకు విశాఖ నగరానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యమ్ వి రాజశేఖర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు . 2020 - 2022 కి గాను రెండు సంవత్సరాల పాటు మును ముందు రాష్ట్రస్థాయిలో నిర్వహించే నామ ప్రచార ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కమిటీ సభ్యులతో కలిసి సారధ్యము వహిస్తారు . వీరితో పాటు రాష్ట్ర అధ్యక్షులుగా సిహెచ్ వెంకట సుబ్బారావు ( విజయవాడ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గా కె సూరి అప్పారావు ( అనకాపల్లి ) రాష్ట్ర కార్యదర్శిగా ఆర్ వి ఎస్ రమేష్ ( విశాఖపట్నం) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బి శివ సీతారాం ( విశాఖపట్నం) రాష్ట్ర కోశాధికారి గా జీ వెంకటేశ్వరరావు ( అనకాపల్లి) మీడియా ఇంచార్జ్ గా డి ఎస్ ఎస్ ఎస్ కె హరనాథ్ (విశాఖపట్నం) ఎన్నికయ్యారు వీరితో పాటు మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన శ్రీ కుసుమ హరనాథ నామ ప్రచార సంస్థ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగే దిశగా నామ ప్రచారాన్ని నిర్వహించడమే కాకుండా భక్తితో కూడిన సేవా కార్యక్రమాలను కూడా చేపడుతుందని మీకు తెలియపరుస్తున్నాము.

## నూకినాయుడుకి ఘన నివాళ్లు

గొలుగొండ : అమరజీవి కామ్రేడ్ లగుడు నూకినాయుడు 23వ వర్ధంతిని గొలుగొండ మండలం ఏఎల్పురంలో స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మేకా సూరిబాబు నాయకత్వంలో అనేక భూపోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు.

# పల్లెల్లోకి డాక్టర్లు.. సరికొత్త వ్యవస్థ

ఖరారు చేయాలని" సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

2021 డిసెంబర్ నాటికి పలాస సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు, 2023 జూన్ నాటికి కడప సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. ఐటీడీఏల పరిధిలోని ఐదు మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి రివర్స్ టెండరింగ్ నిర్వహించే దిశగా ప్రయత్నిస్తున్నామని సీఎంకు అధికారులు వివరించారు. పాడేరు, పిడుగురాళ్ల, పులివెందులలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఈ వారంలో రివర్స్ టెండరింగ్‌కు సన్నాహాలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీకి డిసెంబర్ నెలాఖరులోగా టెండర్లకు ఆహ్వానించాలని, మిగిలిన 12 మెడికల్ కాలేజీల ఏర్పాటుపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌ల పనులు జనవరి నెలాఖరుకు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు. పీహెచ్‌సీల్లో నాడు-నేడు పనులు 2021 సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. 2021 డిసెంబర్ కల్లా ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలని, ఆస్పత్రులను ప్రమాణాలతో నడపడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ అమలు తీరును సీఎం సమీక్షించారు. ఆరోగ్య కార్డుల పంపిణీ, ఆరోగ్య అవసరాలను పరిశీలించారు.

ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో లేకుండా తీసుకుంటున్న చర్యలపై కూడా సమీక్షించారు. ఆరోగ్య ఆసరా కింద ఇప్పటి వరకు 836 ప్రొసీజర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామని, అదనంగా 638 ప్రొసీజర్లకు సాయంపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు. చికిత్స అనంతరం రోగి డిశ్చార్జ్ అయ్యే సమయానికి ఆరోగ్య ఆసరా అందుతుందని, నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలతో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఆరోగ్యశ్రీ హెల్ప్‌డెస్క్‌లు పేషెంట్లకు సంపూర్ణ సేవలు అందించేలా చూడాలని సీఎం సూచించారు. అన్ని ఆస్పత్రుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు కావాలని సీఎం ఆదేశించారు. "పేషెంట్ల పట్ల మనం సానుకూల దృక్పథంతో ఉండాలి. ఆరోగ్యశ్రీ కింద రోగుల నుంచి డబ్బు వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలి. డబ్బు వసూలు చేసిన ఆస్పత్రుల ప్యానల్ తొలగించి చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే ఆస్పత్రులపై రోగికి అవగాహన కల్పించాలి. అంబులెన్స్‌ల నిర్వహణ పూర్తి సమర్థవంతంగా ఉండాలి. అంబులెన్స్‌లు కండిషన్‌లో ఉండేలా క్రమం తప్పకుండా పరిశీలించాలని" సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

# భూవివాదాలకు శాశ్వత పరిష్కారం



తెలిపారు. నిడిగట్టు పంచాయతీ లోని 1300 మంది ప్రజలు ఈ ప్రభుత్వం లో ఇప్పటి వరకు 22 పథకాల ద్వారా రూ.8.62 కోట్లు లబ్ది పొందారని తెలిపారు.

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు భూమిని శాశ్వత వనరుగా ఉంచుకోవాలని, తాత్కాలిక అవసరాల కోసం అమ్ముకోరాదని అన్నారు. భూమిని నమ్ముకున్న వారెప్పుడూ నష్టపోరని అన్నారు. భూమి సర్వే కార్యక్రమం నిజమైన యజమానికి శాశ్వత భూ హక్కు కల్పిస్తుందని తెలిపారు. భూకబ్జా దారులకు చట్టం అంటే భయం లేకుండా పోయిందని అన్నారు. గ్రామ ఉమ్మడి అవసరాలకు కేటాయించిన భూములను ఎవరైనా ఆక్రమిస్తే, ప్రజలు ధైర్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వాటిని కాపాడుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ గతంలో 1920 లో బ్రిటీష్ పరిపాలన లో భూ సర్వే జరిగిందని, మళ్ళీ 100 సంవత్సరాల తరువాత ఇప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పూర్తి స్థాయిలో సర్వే చేస్తారని తెలిపారు.

ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే ఆఫ్ ఇండియా, సర్వే సెటిల్ మెంట్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, స్థానిక సంస్థలు పంచాయతీ, పురపాలక శాఖలు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా లో మొదటగా సర్వే ఈ గ్రామం నుండే ప్రారంభిస్తున్నామని తెలిపారు. భూమి సర్వే డ్రోన్ ల సహాయం తో నిమిషాలలో పూర్తి చేస్తామని, ఒక సెం..మీ కూడా తేడా లేకుండా కొలిచే యంత్రాలు ఉన్నాయని తెలిపారు. రైతులు, ప్రజల సహకారం అవసరం అని, సర్వే సమయం లో రైతులు వారి సమస్యలు, అభ్యంతరాలు తెలియ జేసి వారి భూములకు సరైన హద్దుల తో పత్రాలు పొందాలని అన్నారు. జిల్లా లో సర్వే 3 విడతలుగా జరుగుతుందని, మొదటి విడత లో 920 గ్రామాలు, రెండవ విడత లో 1012 గ్రామాలు, మూడవ విడతలో మిగిలిన 1000 గ్రామాలు పూర్తి చేస్తారని తెలిపారు. సర్వే పూర్తి అయిన తరువాత భూమి పై శాశ్వత హక్కు కల్పిస్తామని, కంక్లూజివ్ టైటిల్ ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవో పి. కిషోర్, సర్వే శాఖ సహాయ సంచాలకులు విజయ్ కుమార్, తహసీల్దార్ ఈశ్వరరావు, ఏంపిడి ఓ వెంకట రమణ, ఇతర అధికారులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెదబాబు, ఎం పి పి అభ్యర్థి వాసురాజు,నాలుగవ వార్డ్ వైసిపి అభ్యర్థి డి కొండబాబు, నిడి గట్టు మాజీ సర్పంచ్ జగన్నాథ అప్పారావు, మైల పల్లి షణ్ముఖ రావు,ఎస్ కరుణాకర్ రెడ్డి, బోర శ్రీనివాస రెడ్డి, గుండా సు మదు నాయుడు యాత కార్పరేషన్ డైరెక్టర్ గా బాడితబోని రాములప్పడు,అర్. ప్రభాకర్ నాయుడు , నమ్మి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

అత్యంత ఖచ్చితమైన భూ అక్షాంశ - రేఖాంశాలతో భూ కమత పటం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవో పి. కిషోర్, సర్వే శాఖ సహాయ సంచాలకులు విజయ్ కుమార్, తహసీల్దార్ ఈశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# 'ఏసుక్రీస్తు మార్గం క్షమా గుణంతో అందరూ నడవాలి




సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. యాత్రలకు వెళ్లే మైనార్టీలకు ఇన్ సెంటివ్ లను పెంచారన్నారు. ముల్లాలకు, పాస్టర్లకు కరోనా భృతిని ప్రకటించారని, దురదృష్టవశాత్తూ కోర్టులో కేసు వేయడం మూలంగా ఆగిందన్నారు.

జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ క్రిస్టియానిటీ అంటే సాటి మనిషి పట్ల జాలి, దయ, కరుణ చూపించడమే దేవుని సేవని నమ్మి విదేశాల నుండి ఎందరో క్రైస్తవ మిషనరీల వాళ్లు భారత దేశానికి వచ్చి మానవ సేవ చేశారని చెప్పారు. వైద్యం, విద్య రూపంలో దీనులకు అందించారని, జీసస్ త్యాగాలు, బోధనలు ప్రచారం చేశారన్నారు. ముఖ్యమంత్రి మోజెస్, పాస్టర్ల సంక్షేమానికి పెద్దపీట వేశారని, మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు.

వైయస్ఆర్ చేయూత పథకం, ఆసరా మొదలైన పథకాల ద్వారా మైనార్టీలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, కరోనా సమయంలో పనులు, ఆదాయం కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం అనేక విధాలుగా సహకారం అందించిందన్నారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలనే ముఖ్యమంత్రి గారి సంకల్పంతో మన జిల్లాలో కూడా మైనార్టీలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.

రెవ.యేసుపాదం ప్రార్థన చేయగా రెవ. అనిల్ పాల్ బైబిల్ పఠనం తో కార్యక్రమం మొదిలైనది. బిషప్ చిన్నప్ప, శామ్యూల్ కరమ్జీ, జి.టైటాస్, ఆర్చ్ బిషప్ ప్రకాష్ బైబిల్ వాక్యాలను, క్రీస్తు జననం గురించి వివరించారు. అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి క్రిస్టమస్ కేక్ ను కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎం.పీ. బి.సత్యవతి, జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మైనార్టీ అధ్యక్షుడు ఫరూఖ్ మాజీ శాసన సభ్యులు రెహమాన్, జాయింట్ కలెక్టర్లు ఎమ్.వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, ఆర్.గోవిందరావు, వియమ్ఆర్ డివి అదనపు కమిషనరు మనజీర్ జిలానీ నాయకులు పిల్లా వెంకటలక్ష్మి, మైనార్జీ నాయకులు ఆనంద్ సర్జీ, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ క్రికెట్ కప్ సాధించాలి.. గ్రామానికి పేరు తేవాలి



గాజువాక : జగనన్న క్రికెట్ కప్ సాధించి, గ్రామానికి పేరు తేవాలని 87వార్డ్ వైకాపా అభ్యర్థి బొడ్డగోవింద్ డి జి పి డైమండ్స్ క్రికెట్ జట్టుకు సూచించారు. విశాఖపట్నం జిల్లాలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న జగనన్న క్రికెట్ టోర్నమెంట్ లో జీవీఎంసీ 87వార్డ్ కణితి కాలనీ దుగ్గపువాని పాలెం గ్రామానికి చెందిన డిజిపి డైమండ్స్ అనే క్రికెట్ జట్టు మొదటి మ్యాచ్ ఎస్ ఎస్ ఫ్రెండ్స్ యూత్ అనే టీమ్ తో తలపడి గెలిచిన సందర్భంగా క్రికెట్ ప్లేయర్స్ అందరికి ఆయన గ్రామం తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి సి సెల్ ప్రధానకార్యదర్శి ఎన్నెటి రమణ, వార్డు అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ, రాష్ట్ర గాండ్ల తెలుకల బి సి కార్పొరేషన్ డైరెక్టర్ చిత్రాడ కనక సూర్య పద్మావతి, పిన్నింటి సంతోష్, అలాగే (డి జి పి డైమండ్స్ ) క్రికెట్ టీమ్ కెప్టెన్ మళ్ల ఆనంద్, వైస్ కెప్టెన్ దుగ్గపు గోవింద్, టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ కాంతారావు ఆధ్వర్యంలో

# రక్తదాన శిబిరం కార్యక్రమం



విశాఖపట్నం : గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని 2వ రోజు వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బి.కాంతారావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైస్సార్సీపీ నాయకులు అక్కరమని వెంకట రావు, ద్రోణంరాజు శ్రీ వత్స ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేచించి అక్కరమాని వెంకటరావు,శ్రీ వత్స మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రక్త దాన శిబిరం నిర్వహించడం అభినంద నీయమని, రక్తం ఎంతో మందికి ప్రాణం ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేచించి వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా రక్త దానం చేసినట్లు వారం రోజులపాటు సేవా కార్యక్రమాలు చెపట్టాన్ననట్లు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విద్యార్థిలోకం అంత అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట కార్యదర్సులు కాగితలా ధీరజ్, బి మోహన్, విద్యార్థి నాయకులు సిహెచ్.క్రాంతి కిరణ్, సాయికృష్ణ, గొంప సురేష్, నమ్మి భరత్, నిషేక్, నవీన్ దాస్, మాధవ్ రెడ్డి,రాజకుమార్ నవీన్ దాస్, శివ, రవి, విజయ్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యజనని శారదా మాత జయంతి వేడుకలు




విశాఖపట్నం : శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు దివ్యజనని మాత జయంతి వేడుకలు సంస్థ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు మాట్లాడుతూ అమ్మ శారదా మాత సాక్షాత్తు కాళీ మాత స్వరూప మని, ఆమె చాలా మృదుస్వభావి నీ, ఆమె సాంగత్యంలో ఎంతోమంది శిష్యులు సన్మార్గం లో నడిచి నారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు ఉమా దేవి, నాగ మణి, భవాని, సత్తిబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

రానున్న ముప్పై ఏళ్ల వరకు

# ఆంధ్రకు జగన్ మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి

## నాగవంశ కార్పొరే షన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ



భీమునిపట్నం : పద్మనాభం మండలం మద్ది గ్రామం లో నాగ వంశ కార్పొరే షన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ మరియు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరియు నాగవంశ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెన్నుచూపని పోరాట స్ఫూర్తి, కార్యదీక్ష ఆయుధాలు గా జగన్ చేస్తున్న పోరాటం స్ఫూర్తి దాయకమన్నారు. మెండుగా ప్రజాభిమానం, తండ్రి దీవెనలు,భగవంతుని ఆశీస్సులే జగన్ బలమన్నారు.అందరూ బాగుం డాలని,ప్రతి ఇంటా సంతోషాలు నింపాలనే సదుద్దేశంతో, నిండైన మనసుతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న జన హృదయ నేత జగన్ అని కొనియాడారు. రానున్న ముప్పై ఏళ్ల వరకు ఆంధ్రకు జగన్ మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి అని అన్నారు. వైసిపి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్నిస్తాయి

## కందుల నాగరాజు



విశాఖపట్నం : యువతకు క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్నిస్తాయని కె ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కందుల నాగరాజు అన్నారు.ఈ రోజు 32వ వార్డ్ పరిధిలో లక్కీ బాక్సింగ్ క్లబ్ విద్యార్థులకు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా హాజరైన కందుల నాగరాజు మాట్లాడుతూ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు చేస్తున్న ప్రయత్నం అభినందనీయ మన్నారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని,శారీరక దారుఢ్యం,మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కోచ్ కుమార్, రావు,రాజు, ఆంటోనీ, భూషణ్,ధను,సాయి,శ్రీను,నీలబాబు,సాయి,సూరిబాబు,హర్ష్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం కు ప్రభుత్వ పీజీ కళాశాల మంజూరు

## - గ్రామీణ ప్రాంత విద్యార్థుల చెంతకు పీజీ విద్య

## - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం : చోడవరం పట్టణంతో పీజీ కళాశాల మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నాళ్ల నుంచో వేచిచూస్తున్న ప్రభుత్వ పీజీ కళాశాల చోడవరం పట్టణంలో మంజూరు చేయడం జరిగిందని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చెంతకు ఉన్నత విద్య తీసుకు రావడం సంతోషంగా ఉందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఎమ్మెస్సీ సైన్స్, మ్యాథ్స్ తో పాటు, ఎంకమ్ గ్రూపులు మంజూరయ్యాయని, త్వరలోనే జ్యోతిరావు పూలే కళాశాల, మహిళా కళాశాలలు రానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంల ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్, వైసిపి నాయకులు మూడేడళ్ల శంకర్రావు, మహిళా నాయకురాలు బొగ్గు శ్యామల, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేసిన వార్డు కమిటీ సభ్యులు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు నియోజకవర్గ పరిధిలో గల 44 వ వార్డు మరియు 49వ వార్డు కమిటీల ఎన్నికలు జరిగాయి. 44 వ వార్డు అధ్యక్షునిగా కోరుకొండ కిషోర్ మరియు కార్యదర్శి గా కోటేశ్వరరావు లు మరియు 49 వ వార్డు అధ్యక్షునిగా పి మురళీ శేఖర్ మరియు కార్యదర్శిగా సంగువాసులు నియమితు లయ్యారు.

వార్డు కమిటీ సభ్యులు అందరూ గౌరవ శాసన సభ్యులు వారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో...

నియోజకవర్గ ఇంచార్జి విజయ్ బాబు, కమిటీ ఎన్నికల అధికారి కశిరెడ్డి దామోదర రావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నడుపూరు లో మెగా రక్తదాన శిబిరం



గాజువాక: నడుపూరు గ్రామంలో ముఖ్య మంత్రి జగన్ జన్మదిన సందర్భంగా వార్డ్ వైకాపా కార్పొ రేటర్ అభ్యర్థి మంత్రి శంకర నారాయణ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వ హించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి మంచి కార్య క్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యం కావాలని కోరారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైకాపా నాయకులు మంత్రి రాజశేఖర్ వైకాపా నాయకులు మూర్తి, పోలారావు, సుమారు 150 మంది రక్త దాతలు పాల్గొన్నారు.

## వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు



గొలుగొండ : గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామ వాలంటీర్లు ఇంటర్వ్యూ విజయవంతంగా ముగిశాయి. ఆరు గ్రామాలకు చెందిన 6 వాలంటీర్ల పోస్టులకు 22 మంది దరఖాస్తు చేసుకోగా మంగళవారం నాడు 15 మంది హాజరయ్యారు. హాజరైన అభ్యర్థులకు ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఈవోపిఆర్‌డి సీతయ్య ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## దివ్యాంగులకు దాతలు చేయూత నివ్వాలి



అచ్యుతాపురం : ఆపదలో ఉన్నవారికి సాయమందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ముఖ్యంగా దివ్యాంగులకు దాతలు చేయూత నివ్వాలని వైసిపి నాయకులు సూచించారు . మండలంలో మోసయ్యపేట గ్రామానికి చెందిన పల్లా నూక అప్పారావు రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ళు పోగొట్టుకున్నాడు. మంగళవారం వైసిపి నాయకులు పంచదార్ల అప్పడు, పంచదార్ల రాజు ఆర్థిక సహాయంతో ట్రై సైకిల్ ను దివ్యాంగుడు నూక అప్పారావుకు వైసిపి నాయకులు చేతులు మీదుగా అందజేశారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లాలం శ్రీను (ఎంపిటీసీ అభ్యర్థి), కొమ్మొజు ఈశ్వరరావు, గ్రామ పెద్దలు యువకులు ఉన్నారు.

# 88వార్డులో ఎపిఐఐసి నిర్వాసితుల సమస్యలపై సమీక్షా సమావేశం



గాజువాక : జివిఎంసి 88 వార్డ్ పెందుర్తి. గాజువాక ఉమ్మడి నియోజకవర్గ పరిధి దువ్వాడ జనసేన పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యులతో వార్డ్ లో గల సమస్యలపై, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా వార్డులో యాదవ జగ్గరాజు పేట, దువ్వాడ గ్రామాల్లో సుమారు 40 సంవత్సరాల క్రితం ఏపిఐఐసి భూములు తీసుకొని రైతులకు న్యాయం చేయలేదని, కనీసం యువతికి ఉద్యోగాలు కూడా కల్పించడం లేదని వాటిపై పార్టీ పరంగా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో చిరు వ్యాపారాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న సామాన్యులకు జీవీఎంసీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పార్టీ దృష్టికి జనసైనికులు తీసుకెళ్లారు. వార్డులో ప్రజలు డ్రైనేజీలు లేక, ఉన్న డ్రైనేజి శుభ్రం చేయలేకపోవడం, వీధిలైట్లు, సచివాలయ సిబ్బంది ప్రజలకు సరిగ్గా సేవలు అందించకపోవడం, మరణ జనన ధ్రువపత్రాలు తీసుకోవడంలో ప్రజలు ఇబ్బంది పడటం వంటి సమస్యలను పార్టీ దృష్టికి తీసుకొనివచ్చారు.

ఈ కార్యక్రమంలో అభ్యర్థి వచ్చిన జనార్ధన శ్రీకాంత్, కర్రి హనుమంతరావు, సిరసపల్లి అప్పారావు, అశోక్, చలం, గండ్రెడ్డి అశోక్, గంగవరం రాజు, గోపి, ప్రసాద్, వెంకటేష్, తేజ, మురళి, సురేష్, రవి, జనసైనికులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### కొత్త రకం కరోనా

కొవిడ్‌ను అరికట్టడానికి పలు దేశాలలో వ్యాక్సిన్‌ను ప్రవేశ పెడుతున్న దశలో, యూకేలో కరోనా వైరస్ పరివర్తనం చెంది వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. పరిస్థితి చేయి దాటడంతో బ్రిటన్‌లో మళ్లీ లాక్‌డౌన్ ప్రకటించవలసి వచ్చింది. ఆ దేశంలో కొవిడ్ కేసులు వారం కిందట 18, 447 ఉండగా, ఇప్పుడు హఠాత్తుగా 35, 928కి పెరిగిపోయాయి. కొత్త రకం వైరస్ విజృంభిస్తున్నదని బ్రిటన్ ఆరోగ్య కార్యదర్శి హెచ్చరించడం గమనార్హం. భారత్‌తో పాటు పలు దేశాలు బ్రిటన్ నుంచి విమానాల రాకపోకలను నిలిపివేసాయి. బ్రిటన్‌లో పేట్రేగిపోతున్న కొత్త కరోనా ఆ దేశానికే పరిమితం కాకపోవచ్చుననే సూచనలు కనిపిస్తున్నాయి. నెదర్లాండ్స్, డెన్మార్క్, ఆస్ట్రేలియా దేశాలలో కూడా కొత్త వైరస్ జాడలు కనిపించాయి. యూకే సందర్శించిన వారిలో ఈ లక్షణాలున్నాయి. దక్షిణాఫ్రికాలో కూడా కొత్త రూపాన్ని సంతరించుకొన్నట్టు వెల్లడైంది. కానీ యూకేతో సంబంధం లేకుండానే ఈ మార్పు జరిగింది.

యూకే పరిస్థితినే పరిశీలిస్తే- లండన్‌లో సోకిన కొవిడ్ కేసుల్లో అరవై శాతం కొత్తరకానికి సంబంధించినవే. పాత వైరస్‌తో పోలిస్తే కొత్తది డెబ్బయి శాతం మరింత వ్యాధికారకమైంది. అతి సులభంగా, వేగంగా ప్రబలుతున్నది. సెప్టెంబర్‌లో కొన్ని మార్పులతో కనిపించిన కరోనా ఇప్పుడు లండన్‌తోపాటు ఇంగ్లాండ్‌లోని పలు ప్రాంతాలలో వేగంగా విస్తరిస్తున్నది. ప్రస్తుతం వివిధ దేశాలలో ప్రవేశ పెడుతున్న వ్యాక్సిన్లు కొత్త రకానికి కూడా పనిచేస్తాయనే అంటున్నారు. కానీ వైద్య నిపుణుల మాటలు వింటుంటే పరివర్తన చెందిన వైరస్‌పై పూర్తి స్పష్టత ఏర్పడలేదనిపిస్తున్నది. ఈ వ్యాధి కొత్తగా వ్యాపించినప్పుడు నెలకొన్న అయోమయం, భయమే ఇప్పుడు కూడా కనిపిస్తున్నాయి. అందుకనే బ్రిటన్ వెంటనే లాక్‌డౌన్ మార్గాన్ని ఎంచుకున్నది. ఇతర దేశాలు బ్రిటన్ నుంచి వచ్చేవారికి తలుపులు మూసివేశాయి.

కరోనా వల్ల ప్రపంచవ్యాప్తంగా 7.68 కోట్ల మంది అస్వస్థులైతే దాదాపు పదిహేడు లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. మన దేశంలో శనివారం నాటికి బాధితుల సంఖ్య కోటికి చేరింది. ఈ మహమ్మారి లక్షా నలబై వేల మందిని బలిగొన్నది. కానీ మన దేశానికి సంబంధించినంత వరకు కొవిడ్ కేసులు తగ్గుతూండటం ఊరట కలిగిస్తున్నది. కానీ కొత్త రకం వైరస్ మన దేశంలో ప్రవేశిస్తే లాక్‌డౌన్‌లతో ఇప్పటికే దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతుంది. బ్రిటన్ నుంచి ఇది దిగుమతి కాకుండా నివారించగలమేమో చూడాలి. కానీ ఎక్కువ కాలం మనుగడలో ఉంటే మన దేశంలోనే ప్రమాదకరమైన పరివర్తన చోటు చేసుకోవచ్చు. అందువల్ల ప్రజలు కరోనా నియమాలను కఠోరంగా పాటించడమే ఉత్తమమైన మార్గం. కరోనా ప్రమాదం తొలిగిపోలేదనే స్పృహ అందరికీ ఉండాలి. ఆ విధంగానే నడచుకోవాలి.

## 59 వార్డులో దిశ చట్టంపై మహిళలకు అవగాహన



ములగాడ : గాజువాక పోలీస్టేషన్ పరిధి జీవీఎంసీ 59 వార్డు హిమాచల్ నగర్ గ్రామం లో సచివాలయం మహిళా పోలీస్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధి గా గాజువాక క్రైమ్ ఎస్ ఐ వెంకట్ రావు, వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్ పాల్గొని మహిళలు ఏవిధంగా సమాజం లో రక్షణ పొందలో, సైబర్ నేరాలు నిరోదించడం ఎలా ప్రవర్తించాలో అవగాహనా కల్పించారు. దిశ చట్టం గురించి వివరించారు. మహిళలు సంఘ విద్రోహ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఆపద ఏదైనా తక్షణమే రక్షణ కోసం పోలీసులను సంప్రదించాలని కోరారు. ప్రజలకు రక్షణ కల్పించేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్ర తలకు విఘాతం కలిగించిన వారు ఎంతటివారైనా ఉపేక్షించబోమని ఎస్ ఐ వెంకటరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సి ఒ మహాదేవి, సచివాలయం సిబ్బంది లక్ష్మణ్ రావు, స్వరూప, వైస్సార్సీపీ నాయకులు గాలి సన్యాసి రావు, నారాయణ రావు, పెద్దిరాజు, లక్ష్మి, వాలంటీర్ లు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సబీరా బేగం ఆధ్వర్యాన పండ్ల పంపిణీ కార్యక్రమం



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ యువ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, విశాఖ పట్టణం లోని 39 వార్డు లోగల మదర్ ఏ సా దావతుల్ హాఖ్ అరబ్బిక్ స్కూలు, పిల్లలకు పండ్లను పంపిణీ చేసిన, వైఎస్సార్సీపీ మైనారిటీ మహిళానేత, మరియు, ఎపిబిసి షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ సబీరా బేగం

ఈ కార్యక్రమంలో మదర్సా ఇమామ్, హాఫీస్ మరియు ఓవైష్ కర్ణి, అయాజ్ కేసర్, ఎజాజ్ అహ్మద్, జ్యోతి భాస్కర్, సద్దాం హుస్సేన్, సయ్యద్ అఫ్రిది మరియు అంబాబు పాల్గున్నారు.

## 14వవార్డులో సోలార్ ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటుకు

# కృషి చేసిన అనిల్ కుమార్ రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం లోని 14 వార్డు బిల్లాల కొలనీ , ఏ.ఎస్.ఆర్ నగర్ లో 14 వార్డు వైస్సార్ కార్పొరేటర్ అభ్యర్థి కఠారీ అనిల్ కుమార్ రాజు వార్డ్ పర్యటన లో పలు మార్లు కొలనీ వాసులు కొండ మీద ప్రాంతంలో చాలా చీకటి గా వున్న ప్రదేశాలలో విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయమని కోరడమైనది. ఆ సమస్య ను అనిల్ కుమార్ రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే స్పందించి పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ తో మాట్లాడి ఆయన ఎంపీ నిధులతో అటల్ జ్యోతి యోజన ద్వారా ఉత్తర నియోజకవర్గ పరిధిలోని మొత్తం 100 సోలార్ పోల్స్ మంజూరు చేశారు. వీటిలో బిల్లాల కొలనీ , ఏ ఎస్ ఆర్ నగర్ లో మంగళవారం ఎమ్ పి కార్యాలయ ప్రతినిధి ఆళ్ల శివ గణేష్ సమక్షంలో 4 సోలార్ పోల్స్ వార్డు వైకాపా అభ్యర్థి కటారి అనిల్ కుమార్ రాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . . ఇందుకు సహకరించిన కె కెరాజు కి మరియు పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ కి అనిల్ కుమార్ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యువనాయకులు నంబలా రాజేష్ కుమార్, గుడివాడ పృధ్వి, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుక



దేవరాపల్లి : మండలంలోని ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త ఎస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు తదితర బహుమతులను అందజేశారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణ మాట్లాడుతూ రామానుజన్ సంఖ్య శాస్త్రం లో ఎనలేని కృషి చేశారన్నారు.

## క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలి

తెలుగుదేశం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు



విశాఖపట్నం : క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని తెలుగుదేశం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు కోరారు. తెలుగుదేశం అధికారప్రతినిధి,విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ అధినేత విల్లూరి డాక్టర్ చక్రవర్తి ,విల్లూరి తిరుమల దేవి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం డాబాగార్డెన్స్ లో క్రీస్తు జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా హాజరైన పల్లా మాట్లాడుతూ తల్లిపేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న చక్రవర్తిని అభినందించారు.గీతం సంస్థల అధినేత ఎం.భరత్ మాట్లాడుతూ క్రిస్మస్ మాసంలో అందరికీ సేవచేస్తున్న చక్రవర్తి దంపతులు,మరిన్ని సేవ కార్యక్రమాలు చేసేదిశగా పురోగమించాలని ఆకాంక్షించారు.సాయి పూజ ఫౌండేషన్ అధినేత వానపల్లి రవికుమార్ మాట్లాడుతూ పవిత్ర గ్రంథం బైబిల్ ద్వారా క్రీస్తు చేసిన బోధనలు సర్వమానవాళి హితంకోసమేనన్నారు.ప్రపంచవ్యాప్తంగా అత్యధికులు జరుపుకునే పండుగ క్రిస్మస్ అన్నారు.చినరెహమాన్ మాట్లాడుతూ ముస్లింలకు,క్రిస్తవులకు సమీప స్వారూప్యంఉందన్నారు.విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ క్రీస్తు అందించిన ప్రేమసందేశం,కరుణా మార్గం ప్రపంచమానవులందరికీ శిరోధార్యమన్నారు.. క్రీస్తు బోధనల ప్రకారం అందరూసామజిక సేవకు పునరంకితులవ్వాలని కోరారు.పాస్టర్ జార్జి ముల్లర్,సార్డీస్ లు చేసిన ప్రార్ధనలు అందరినీ ఆకట్టుకున్నాయి.క్రొవొత్తులు వెలిగించి క్రీస్తును ప్రార్ధనలతో,చక్కని గీతాలతో ప్రార్ధించారు.అనంతరం ముఖ్య అతిధుల చేతుల మీదుగా క్రిస్మస్ కేకును కట్ చేసి ఆహూతులకు పంచారు.దాదాపు మూడువందల పేద మహిళలకు చీరలు ముఖ్య అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ వేడుకల్లో ప్రకాష్ బెన్హర్,జాఫరుల్లా,చిన్న రెహ్మాన్,కాసాని సత్య నారాయణ , బాపు ఆనంద్,సారిపల్లి మహేష్ తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మహిళా కార్యకర్తలు మహిళా సంఘాలు విరివిగా పాల్గొన్నారు

## చెట్టుపల్లిలో రెవెన్యూ అధికారులు వేదింపులు

- జనసేన నాయకులు సూర్యచంద్ర ఆరోపణలు



నర్సీపట్నం : చెట్టు పల్లి లో రెవెన్యూ అధికారులు వేధిస్తున్నారంటూ భవన నిర్మాణ కార్మికుడు కుటుంబం ఆవేదనకు గరయ్యింది అని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజాన వీర సూర్య చంద్ర ఆరోపించారు. నర్సీపట్నం మండలం చెట్టు పల్లి గ్రామంలో నివసిస్తున్న అటువంటి ఎర్ర భవాని ,గంగిరెడ్ల రాజులమ్మ జన ఇద్దరు కు గత ప్రభుత్వ హయాంలో సెంటు నర చొప్పున ఇళ్ల పట్టాలు ఇచ్చి ఉన్నారు ఆ స్థలంలో వారు గత ప్రభుత్వంలో పని చేసినటువంటి రెవెన్యూ అధికారులు చూపించిన విధంగా ఆ స్థలంలో నాలుగు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి గొయ్యిని మట్టితో చదును చేసుకొని ఉంటే ఆ స్థలంలో రైతు భరోసా బిల్డింగ్ కడతామని చెప్పి మేం పని కి వెళ్ళిన టైంలో మా స్థలంలో పని ప్రారంభించారు ఇది ఏమని అడిగితే ఇది మీ స్థలం కాదు మీరు ఎవరితో చెప్పుకుంటారు చెప్పుకోండి అంటున్నారు అని అన్నారు. అప్పుడే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించారు కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చి ఆ స్థలంలో పని ఆఫ్ మన సరే ఆపకుండా పని చేయడం మొదలు పెట్టారు.జనసేన తరపున ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నర్సీపట్నం మండల జనసేన పార్టీ గ్రామీణ అధ్యక్షుడు వూడి చక్రవర్తి . ఎర్ర ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలపై భారాలు పడే పట్టణ సంస్కరణలు రద్దుచేయాలి!.....

## పౌర సేవలను ప్రైవేటీకరించే విధానాలను ఐక్యంగా తిప్పికొడదాం!!





గాజువాక: పట్టణ ప్రజలపై భారాలు పడే పట్టణ సంస్కరణలను తక్షణమే రద్దుచేయాలని, పౌరసేవలను ప్రైవేటీకరించే విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని వార్వా ,నివాస్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పౌరగ్రంధాలయంలో జరిగే సదస్సు లో ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖ అపార్ట్ మెంట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేష న్ (వార్వా) గ్రేటర్ విశాఖ రెసిడెంట్ కాలనీ అసోసియేషన్స్ ఫెడరేషన్ విశాఖపట్నం (నివాస్)) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పిట్టా నారాయణమూర్తి (నివాస్) ఎన్.ప్రకాష్ రావు (వార్వా) మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఎవైఎస్ఆరిసిసి ప్రభుత్వాలు కరోనా కష్టకాలంలో ఆదాయాలు కోల్పోయిన ప్రజలను, విద్యా, వ్యాపార, వాణిజ్య సంస్థలను ఆదుకోవాల్సింది పోయి పెనుభారాలు మోపడానికి ఈ సంస్కరణలు తీసుకురావడం బాధాకరంమని అన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం తీసుకువచ్చే ఈ పట్టణ సంస్కరణలు అమలు చేయబోమని ప్రకటించడమే కాకుండా ఉన్న పన్నులను తగ్గించి ప్రజలకు ఊరట కల్పిస్తుంటే, మన రాష్ట్రంలో వైఎస్సార్ ప్రభుత్వం లొంగిపోయి శాసనసభలో ఏకపక్షంగా మున్సిపల్ చట్టాలు మార్చేసి ప్రజలపై పెను భారాలు మోపబోతున్నది మండి పడ్డారు. ఇకనుండి ఇంటి పన్నును ఆస్తి విలువను బట్టి వేస్తారని,ఆస్తి విలువ అంటే ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ రేట్ల ప్రకారం స్థలం విలువ, ఇంటి నిర్మాణానికి విలువ కలిపి దానిపై పన్ను వేస్తారని అన్నారు. ఆక్రమణ స్థలాలలో, పట్టాలు లేని స్థలాలలో నివసించే వారిపై ఆస్తి విలువపై రెట్టింపు పన్ను వేస్తారన్నారు. అంతేకాదని ప్లాను లేకపోయినా, ప్లాను ఉన్నా అతిక్రమణలు ఉంటే 25 శాతం నుండి100% వరకు వారిపై అదనంగా పన్ను వేస్తారన్నారు. ఈ లెక్కన పన్నులు వేస్తే ఇప్పుడున్న పన్నుపై 10 నుండి 20 రెట్లు పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నారు. ఎప్పుడూ లేని విధంగా చెత్తపై కూడా పన్ను విధించడానికి చట్టం మార్చేశారన్నారు. మంచి నీరు, డ్రైనేజీ, పారిశుధ్ధ్య నిర్వహణ ఇవన్నీ కల్పించడానికి ప్రతి మున్సిపాలిటీలో అయిన ఖర్చు లెక్కించి ఆ మొత్తాన్ని ప్రజల నుండి రాబట్టే విధంగా ఛార్జీలు

పెంచి ప్రజలను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పేదవారికి 375 చఅ (సుమారు 40చ.గజాల)లోపు ఉన్న ఇళ్లకు సంవత్సరానికి రూ. 50లు మాత్రమే పన్ను వేస్తామంటున్నారు. సంతోషమే, కానీ గత చట్టంలో పేదలకు రాయితీలు ఉన్నప్పటికీ ఎక్కడా అమలు లేదు. ఇప్పుడైనా అమలు జరుగుతుందనే గ్యారంటీ లేదన్నారు. మంచినీటి చార్జీలు పెంపు పై మాట్లాడుతూ జివిఎంసిలో ప్రస్తుతం నివాస గృహాలకి 3/4 ఇంచ్ కొళాయికి రు 160/-లు, 1/2 ఇంచ్ కొళాయికి రు 120/-లు పేదలకు రు 40/-లు, అపార్ట్ మెంట్ల వాసులకు కిలోలీటరుకు రు 15/-లు చొప్పున వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం మంచినీటి చార్జీలు చాలా భారీగా పెంచుతున్నారు. కొలాయిలకు మీటర్లు లేకపోతే నెలకి రు 100 నుండి రు 350/-లు వరకు పెంచాలని నిర్ణయించారు. ఇప్పుడు రు 40/-లు బిల్లు చెల్లిస్తున్న వారికి రు 100లు నుండి రు 350/-లు చెల్లించికోవాల్సివస్తుందన్నారు. జివిఎంసిలో ప్రతిఇంటి కొళాయికి మీటర్లు పెడితే ఇప్పుడు 160/-లకు వస్తున్న మంచి నీరు 450/-లు అవుతుందన్నారు. కొత్తరేట్ల ప్రకారం మంచినీటి చార్జీలు 2 నుండి 4 రెట్లు పెరుగుతాయన్నారు. జివిఎంసి పరిధిలో ఇప్పుడు మురుగునీటి కనెక్షన్ కి ప్రతి ఇంటి యజమాని కనెక్షన్ డిపాజిట్ క్రింద రు 1000/-లు, ప్రతి నెలా మురుగునీటి దార్జీల ద్రింద రు 40/-లు చెల్లించాలని నిర్ణయించారన్నారు. డిపాజిట్లు కట్టకపోతే ఇంటి కొళాయి కనెక్షన్ తొలగిస్తారని అన్నారు.

జివిఎంసి పరిధిలో ఇప్పుడు అపార్ట్మెంట్ వాసుల నుండి ప్రతి నెల చెత్తకి యూజర్ చార్జీలనువసూలు చేస్తున్నారు. తడిచెత్త-పొడి చెత్త పేర కొన్ని వార్డుల్లో రు 30/-లు వసూలు చేస్తున్నారు. ఇక నుండి ప్రతి ఇంటి నుండి చెత్త పై యూజర్ చార్జీలు వసూలు చేస్తారు. ప్రతి ఇంటిలో రెండు డబ్బాలు (తడి-పొడి చెత్తలకు) పెట్టుకొని మున్సిపల్ కార్మికుడికి ఇవ్వాలి. అలా వేరుచేయకపోతే మీ ఇంటి నుండి చెత్త తీసుకువెళ్ళరు. అంటే కేంద్రం ఆదేశాలను అమలు జరపక తప్పదని వైఎస్సార్ ప్రభుత్వం ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నది. కేంద్రం పౌర సేవలన్నింటికీ ప్రైవేటీకరించే దానికి ఈ విధానాలు అవలంభిస్తున్నదని మండిపడ్డారు. దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖండించకపోగా అమలు చేస్తామని చెప్పడం దౌర్భాగ్యం అని అన్నారు. రెండు వేల కోట్ల రూపాయల అప్పు కోసం జనంమీద పది వేల కోట్ల రూపాయల భారం వేస్తున్నది. అనేక రాష్ట్రాలు కేంద్రం బిల్లులను వ్యతిరేకించాయి. అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి.

ఇది అప్రజాస్వామికం. మున్సిపాలిటీలు నడవాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలకు నిధులు, గ్రాంట్లలో వాటా ఇవ్వాలి. అది గాలికొదిలేసి మున్సిపాలిటీ నడవాలంటే జనంపై పన్నులు వేయాలని కొత్త విధానాలు రుద్దటం రాజ్యాంగ విరుద్ధం. ఈ ప్రమాదాన్ని ఇప్పుడే తిప్పికొట్టాలి. లేకపోతే శాశ్వతంగా పట్టణాలలో ప్రజలు బతకడమే కష్టమవుతుంది. పార్లమెంటులో

ఏకపక్షంగా మోడీ ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక చట్టాలపై రైతులు తిరగబడుతున్నారు. ప్రభుత్వం చర్చలు జరపక తప్పడం లేదు.


రైతు ఉద్యమమే మనకు స్ఫూర్తి. ఉమ్మడిగా పోరాడుదాం. మున్సిపల్ చట్ట సవరణలను రద్దు చేయాలని కోరుదాం. పన్నుల భారాలు తగ్గించాలని ఈ ఉద్యమిద్దాం. మీరూ భాగస్వాములు కండి. మీ వీధిలో అసోసియేషన్లు, సంఘాలు తీర్మానాలు చేయండి. ప్రతి ఇంటి నుండి సంతకాలు సేకరించండి. నిరసన తెలపండి. సచివాలయం ముందు ధర్నాలు చేయండి. వినతి పత్రాలు ఇవ్వండి. ఉద్యమించండి, భారాలను తిప్పికొడదాం! పై సంస్కరణలకు ఉపసంహరణకై ఈ క్రింది కార్యక్రమాలు చేపట్టాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు హాజరయ్యారు.

# 8వరోజు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు

విశాఖపట్నం : కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో తేది.15-12-2020న ప్రారంభమైన మార్గశిరమాసోత్సవములు సందర్భంగా శ్రీ చక్రనవ వర్నార్చన, లక్ష్మీహోమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ నిర్వ హించుట జరిగినది. నేటికి 8వ రోజు మంగళవారం అగుటచే అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మ వార్ని దర్శించు కున్నారు. మార్గశిరమాసో త్సవములు-2020-21 నగరంలో గల శ్రీ రు. అన్నధానం:

ప్రతి రోజు నిర్వహించు అన్న ప్రసాద వితరణ కోవిడ్-19 నిబంధనలు కారణమున ప్యాకెట్ల ద్వారా 500 మంది భక్తులకు పంపిణి చేయుట జరిగినది. భక్తులకు ప్రత్యేక విజ్ఞప్తి. కరోణ వైరస్ (కోవిడ్-19) కారణంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహెూత్సవములలో కోవిడ్- 19 కారణంగా సామాజిక దూరం పాటిస్తూ పరిమిత సంఖ్యలో భక్తులను శ్రీ అమ్మవారి లఘు దర్శనం అనుమతించిన సందర్భంలో భక్తులకు స్లాట్ సిస్టం ఏర్పాటు చేసినప్పటికీ గ్రామీణ మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు స్లాట్ స్లిప్ పొందలేని పరిస్థితుల్లో గ్రామీణ మరియు దూర ప్రాంతం నుండి శ్రీ అమ్మవారి దర్శనం మనకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన టికెట్ సెల్ ఏర్పాటు చేసి సదరు సెల్ ద్వారా వంద రూపాయలు ప్రత్యేక దర్శనం టికెట్లు జారీ చేయుటకు దేవస్థానం వారు ఏర్పాటు చేసి ఉన్నారు. భక్తులు ఈ సౌకర్యం ఉపయోగించుకోవలసిందిగా కోరడమైనది శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారికి సువర్ణ పుష్పములతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవ స్థానంలో తేది: 22-12-2020 మంగళ వారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం. 7.00 గం.ల నుండి 8.00 గం.ల వరకు నిర్వహించుట జరిగినది. ఈ పూజలో 20 ఉభయదాతలు పాల్గొనారు త్రికాల పంచామృతాభిషేకం:

నేటి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 22 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ ఆసక్తి గల భక్తులు మార్గశిర లక్ష్మి వారంలలో రూ. 7500/-, లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో రూ. 2500/- చెల్లించి పూజలో





పాల్గొనవచ్చును. ఆంధ్ర బ్యాంక్, కొత్త రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెం060810011006691 ఐఎఫ్ఎస్సి కోడ్ : ఎఎన్డిబి 000608లో చేలించవచ్చును. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించ వలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సా ప్ నెంబర్లు: 9550758133, 63022260299, 9291284550 మరియు మెయిల్ ID endow-eokanaka @gov.in% ద్వారా పంపవచ్చును.

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం (శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానం యొక్క దత్తత దేవా లయం) శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్తర ద్వారా దర్శనం:ముక్కోటి ఏకాదశి నాడు శ్రీ మహావిష్ణువు ఉత్తరద్వారముద్వారా సమస్త భక్తులకు దర్శనము ఇస్తారు. అందుకే ఈ ఏకాదశి వైకుంఠ ఏకాదశి అని అంటారు. ఈ ఏకాదశి నాడు మూడు కోట్ల మంది దేవతలు కూడా స్వామి వారిని ఆరాధిస్తారు. కనుకనే ఈ ఏకాదశి ముక్కోటి ఏకాదశి అని కూడా అంటారు. ఈ ఏకాదశి రోజున ఎవరు భక్తితో ప్రాత. కాలమునే విష్ణువున ఆరాధించి ఏకాదశి వ్రతమును ఆచరిస్తారో వారి యొక్క జన్మాంతరపాపములు తొలగి అంత్యమున విష్ణులోకములు పొందేదరు అని శాస్త్రమున చెప్పబడినది కనుక ఈ ఏకాదశిని మోక్ష ఏకాదశి అని కూడా అంటారు. అందు వలన వైకుంఠ ఏకాదశినాడు విష్ణువును పూజించుట, ఉపవాసము చేయుట అత్యంత శుభప్రదమైనది మరియు ఫలప్రదమైనది. కావున తేది. 25-12-2020 శుక్రవారం అంబికాబాగ్ నందు గల శ్రీ సీతారాంచంద్ర స్వామి వారి దేవాలయం నందు స్వామి వారి ఉత్తరద్వార దర్శ నం ఏర్పాటు చేయడమైనది. భక్తులు శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్ని ఉత్తర ద్వార దర్శనం చేసుకొని తరించప్రార్ధన. గమనిక:- ఉదయం గం.. 5.30 ని..ల నుండి రాత్రి 8.00 గం..ల వరకు ఉత్తర ద్వారా దర్శనములు అనుమతించబడును.

# అటోడ్రైవర్లుకు యూనిక్యూ ఐడి తీసుకోవాలి

విజయభాను ప్రతినిధితో ఎస్ఐ రామకృష్ణ



పరవాడ : మండలములో గల అటోడ్రైవర్లు నూతనఐడీ నెంబర్లును తీసుకొవాలి అని ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు. మంగళవారము అయన స్దానిక ఎస్ఐ రామ కృష్ణతో మాట్లడుతూ నగర పోలీసు కమీషనర్ అదేశాలు మేరకు స్దానికట్రాఫిక్ సిఐ అధ్వర్యములో నూతన యూనిక్యూ నెంబర్లును అమరుస్తున్నామని తెలిపారు. మండలములో గల అటోడ్రైవర్లు డ్రైవింగ్ లైషన్సు, అదార్ కార్డు, అటోరిజిస్ట్రేషన్ సర్టిపికేట్స్ స్దానిక పోలీసు స్టేషన్ లో అందజేసి కొత్త నెంబర్లును తీసుకొవాలిని అన్నారు.పాత నెంబర్లు చెల్లుబాటుకావుఅని పాతనెంబర్లుతో చలామనీ అయితే చట్టపరమైన చర్యలుతప్పవనీ ఈసందర్భంగా ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.

## శ్మశానవాటికలో బోర్‌వెల్ ప్రారంభం



మాకవరపాలెం : మాకవర పాలెం మండలం బూరుగు పాలెం శ్మశానవాటికలో బోర్ వెల్‌ను మంగళవారం వైసిపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండ లాధ్యక్షులు రుత్తల సత్య నారాయణ, నాయకులు భీమి రెడ్డి గోవిందరావు, పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లోకి వచ్చి ఒరిస్సా ఫారెస్ట్ అధికారుల అక్రమణను ఖండించిన

# సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కిల్లోసురేంద్ర



అనంతగిరి : గిరిజన సంఘం డుంబ్రిగుడ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం తుతంగి పంచాయతీ బల్లకట్టు గ్రామంలో ఒరిస్సా ఫారెస్ట్ అధికారులు ఆంధ్ర ఫారెస్ట్ భూములు అక్రమనను వ్యతిరేకంగా మరియు కిలో మీటర్ ఆంధ్ర సరిహద్దు లోపల వచ్చి ఫారెస్ట్ భూములు ఆక్రమణ ను ఖండిస్తూ గిరిజనసంగం రాష్ట్రసకమిటి సభ్యుడు టి,సూర్యనారాయణ అధ్యక్షత న బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఎం రాష్ట్రాకమిటి సభ్యుడు కీల్లోసురేంద్ర మాట్లాడుతూ....

1) డుంబ్రిగుడ మండలం లితూట్టంగి పంచాయతీ బల్లకట్టు,బల్లగడ్డ,దూబరాయి,జరాయి,దాతురు, తోకలసేరు, ఇసుకలు, లాసేరు,సంగంవలస గ్రామానికి చెందిన 500 ఎకరాలు అడవిభూములు సుమారు 200 ఎకరాలు గిరిజనుల కాపీ తోటలు ఒరిస్సా సరిహద్దుల్లో ఉన్నదని ఒరిస్సా ఫారెస్ట్ అధికారులు సరిహద్దు రాళ్లు పాతాడాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలి. 2)ఒరిస్సా అధికారులు లిఆంధ్ర ఫారెస్ట్ భూములు ఆక్రమణను అరికట్టి గిరిజనుల సాగులో ఉన్న ఫారెస్ట్ భూములను రక్షణ సర్యలు తీసుకోవాలి. 3)ఆంధ్ర ఒరిస్సా అధికారులు జాయింట్ సరిహద్దు సర్వే వెంటనే నిర్వహించి ఆయా ప్రాంతంలో శాశ్వత సరిహద్దు ఏర్పాటు చేయాలి 4) కొల్లపుట్ పంచాయతీ లో ఆంధ్ర,ఒరిస్సా సరిహద్దు సమస్య వివాదం జరుగుతుండగా తుట్టంగి పంచాయతీ 9 గ్రామాల సరిహద్దు ఫారెస్టు భూముల్లో ఒక కి.మీ లోపల ఓరిస్సా అధికారులు ఆక్రమణను రాష్ట్రప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చెయ్యడమైనది. ఈకార్యక్రమంలో సీపీఎం డుంబ్రిగుడ మండలకార్యదర్శి ఎస్పి,పోతురాజు,గిరిజనసంగం తుట్టంగి పంచాయతీ నాయకులు వి,సింహాచలం, కె.సత్యారావు, ఎస్,గోపి కొల్లపుట్ పంచాయతీ ఆంధ్ర సరిహద్దు భు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు జి,సుందర్ రావు,కార్యదర్శి ఎస్,రాజు, కమిటీ సభ్యులు జి.సింహాచలం పాల్గొని మద్దతు తెలిపారు తుతంగి పంచాయితి ఆంధ్ర సరిహద్దు భు పరిరక్షణ అధ్యక్షుడు వి,బుద్దన్న కార్యదర్శి ఎమ్,ఆనందరావు తో పాటు పంచాయతీ నుండి సుమారు 300 మంది గిరిజనులు పాల్గొన్నారు.

# 'కోటి తులసి పూజ'లో పాల్గొన్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్న వరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవ స్థానం నందు లోక కళ్యాణా ర్థము, రాష్ట్ర మంతయు సస్య శ్యామలంగా ఉండుటకు గాను ది.16.12. 2020 వ తేది నుండి ది.25.12. 2020 వరకు నిర్వహించు "కోటి తులసి పూజ" నందు మంగళ వారం సాయం త్రం 4.00 గంటలకు బ్రహ్మశ్రీ చాగంటి. కోటేశ్వర రావు పాల్గొని శ్రీ సత్య నారాయణ స్వామి వారిని దర్శంచుకున్నారు. ఆయనకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఘన స్వాగతం పలికి శ్రీ స్వామివారి ప్రత్యేక దర్శనము ఏర్పాట్లు చేశారు.

# విజిలెన్స్ ఆధికారులు నివేదికను బహిర్గతం చేయాలి



దేవరాపల్లి : తెనుగుబూడి గురుకుల పాఠశాలలో విజిలెన్సి అధికారులు తనిఖీలు లను బహిర్గతం చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న ఓప్రకటన విడుదల చేశారు. వారం రోజులు క్రితం విజిలెన్స్ ఆధికారులు గురుకుల పాఠశాలలో జరిగిన తనిఖీలను విజిలెన్స్ అధికారులు బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచడం అవినీతిని ప్రోత్సహించ డమేనని అన్నారు. వారం రోజులు క్రితం విజిలెన్స్ డి ఎస్ పీ అద్వర్యంలో గురుకుల పాఠశాలలో ఆహర ధాన్యాలు పై ధర్యాప్తు జరిపి నివేదిక ను బైటపెట్టకుండా ఉంచారని అన్నారు. మా టి,వి గది లో అక్రమంగా 5 వేల కిలోల బియ్యం నిల్వ ఉన్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించడం జరిగిందని దీన్ని సీల్ చేసిన అధికారులు దీనికి కారణం,అయిన అధికారులు పై చర్యలు తీసుకోలేదని తెలిపారు. గతంలో కూడా నాడు నేడు పనులపై దర్యాప్తు చేయాలని సిపిఎం పిర్యాదు మేరకు దర్యాప్తు జరిపిన ఆధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. పాత బిల్డింగులు కూల్చివేసిన 20 టన్నులు స్కెరప్ ను అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకున్న ఉన్నతాధికారులు పట్టించుకోలేదని అన్నారు. దీనిపై వెంటనే చర్యలు సమగ్రమైన దర్యాప్తు జరిపించి ప్రస్తుతం విజిలెన్స్ అధికారులు దర్యాప్తు ను వెంటనే బహిర్గతం చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# రక్తదానం చేయాలి.. 'ప్రాణదాతలు' కావాలి

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

- విల్లూరి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- ఘనంగా అన్నదానం - 48 కేజీల భారీ కేక్ కటింగ్



విశాఖపట: రక్తదానం చేసి. 'ప్రాణదాతలు' కావాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. వైసీపి ఎక్స్ సిటీ యూత్ ప్రెసిడెంట్, ప్రముఖ సంఘ సేవకులు, ఆధ్యాత్మికవేత్త, వి ఎం ఆర్ ఫౌండేషన్ అధినేత విల్లూరి భాస్కర రావు ఆధ్వర్యంలో..మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 'విల్లూరి యువసేన' ఉత్సాహంగా రక్తదానం చేశారు. అనంతరం జగన్ జన్మదినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ 48 కేజీల భారీ కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. నిరుపేదల కోసం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది ప్రజలు అన్నదానానికి విచ్చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం జగన్ పేద ప్రజల ఆశాజ్యోతి అని కొనియాడారు. చరిత్రలో ఎన్నడూ..ఏ రాష్ట్రంలోని లేనివిధంగా.. పేద ప్రజల కోసం లెక్కలేనన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. సంక్షేమ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బెహరా వెంకట రత్నం తదితరలు పాల్గొన్నారు.

## ఢిల్లీ రైతులకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ



మాకవరపాలెం : ఢిల్లీలో జరుగుతున్న రైతులకు మద్దతుగా మంగళవారం సాయంత్రం మాకవర పాలెం మండలంలో దాలింపేట గ్రామంలో సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఒనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎముకలు కొరిచే చలిలో ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.సత్తిబాబు, రైతులు పాల్గొన్నారు.

# క్రీడలతో శరీర ధృడత్వము...: ఎమ్మెల్యే గుడివాడ



అనకాపల్లి : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అనకాపల్లి శాసన సబ్యులు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విశాఖ నగర పరిధిలోని 98 వార్డులలో ఉన్న, క్రీడాకారుడుని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను మంగళవారం జిల్లా ఖో ఖో అద్యక్షులు దాడి జైవీర్ తో కలిసి ప్రారంభించారు. స్దానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమర్‌నాద్ పాల్గొని, మాట్లాడతూ ఇటువంటి పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. గెలుపొందిన వారికి పది లక్షలు ద్వితీయ బహుమతి పొందినవారికి బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. 422 టీములు, ఆడడం జరుగుతుందన్నారు. 6750 క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనడం విశేషం అన్నారు. ఈ పోటీలను క్రీడాభిమానులు జయప్రదం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీరామమూర్తి, టిపిఆర్ రమేష్, వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు, డాక్టర్ రామ్మూర్తి, పలకా రవి, ఆళ్ల నాగేశ్వరరావు, జాజుల రమేష్, పీలా రాంబాబు, కొణతాల భాస్కర్, సూరి శెట్టి రమణ అప్పారావు, పి మురళి కృష్ణ, సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, మండల పార్టీ అధ్యక్షులు గొర్లి సూరి బాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, క్రికెట్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో
# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం
(శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలు)




పెద్దాపురం : రామారావు పేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురుష్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా శ్రీప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్, సిహెచ్.విజయ్ ప్రకాష్, ప్రొఫెసర్ సంతానంగారు, సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్.వి.వి.యస్. మూర్తి పాఠశాల ఆవరణలో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేశారు. తదనంతరం ప్రొఫెసర్ సంతా నం మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 20 శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు అని కొనియాడారు. సీనియర్ ప్రిన్సిపల్ మూర్తిగారు మాట్లాడుతూ 10 సంవత్సరాల వయస్సులోనే రామానుజన్ గారు గణితం పట్ల అనుబంధం ఏర్పరుచుకున్నారని ఈ వయస్సులోనే ఎస్.ఎల్ లోని త్రికోణమితి మీద రాసిన పుస్తకాలను వంటబట్టిం చుకున్నాడు అని చెప్పి నేటికాలంలో విద్యార్థులు కూడా అనేక పుస్తకాలు చదివి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తి భారతదేశంలో పుట్టడం భారతీయులు చేసుకున్న అదృష్టమని, ఆయన ఎన్నో సిద్ధాంతాలను రూపొందించారని అందుకే శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలలో గణితం నేర్చుకునే విద్యార్థుల కొరకు వివిధ ప్రోగ్రామ్ లు, కోర్సులు ప్రవేశపెట్టబడినవి అని చెప్పారు. జనగణమణతో ఈ కార్యక్రమాన్ని ముగించారు. ఈ తరువాత ఆన్లైన్ ద్వారా గణిత మేధావి స్కూల్ వేదిక్ మేథమెటిక్స్ డైరెక్టర్ అయిన వినయ్ నాయర్ మరియు ఆస్ట్రేలియాకి చెందిన మేథమెటిక్స్ హిస్టోరియన్ అయిన జొనాథన్ క్రాబ్ ట్రీ గార్లచే ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు మ్యాథకు సంబంధించి మెళకువలు తెలియజేసి కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎమ్.టి.యస్. శరణ్ అనే విద్యార్థి చేసిన శ్రీనివాస్ రామానుజన్ ఏకపాత్రాభినయం అందరినీ ఆకట్టుకుంది. తరువాత ప్రొఫెసర్ సంతానం గారు సీనియర్ ప్రిన్సిపాల్ మూర్తిగారు, శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.విజయ్ ప్రకాష్ ఆన్ లైన్ ద్వారా విద్యార్థులతో కూడా మాట్లాడారు.

# జిల్లాస్థాయి షెటిల్ టోర్నమెంట్ విజేతలకు సన్మానం


జిల్లాస్థాయి షెటిల్ టోర్నమెంట్ విజేతలు, సిబ్బందితో ఫైర్ స్టేషన్ అధికారి వి.వి.రమణ

చోడవరం : విశాఖలోని ఈనెల 20వ తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీల్లో విజేతగా నిలిచిన చోడవరం ఫైర్ స్టేషన్ ఫైర్ మాన్ డి ఎ.వి.సత్యనారాయణ, ఫైల్ హెూం గార్డ్ జి శ్రీనివాసరావు లను చోడవరం ఫైర్ స్టేషన్ అధికారి వి.వి.రమణ తమ సిబ్బందితో కలిసి మంగళవారం ఘనంగా సత్కరించారు. అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో చోడవరం ఫైర్ స్టేషన్ సిబ్బంది ద్వితీయ స్థానం లో నిలవడం సంతో షంగా ఉందని వి.వి.రమణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

పి.నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో
# 104 మందికి కరోనా పరీక్షలు




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రామ్మో హన్ రావు ఆద్వర్యంలో రావికంపాడు ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ బృందం డాక్టర్ పి.రవికుమార్,డాక్టర్ విక్రమ్,డాక్టర్ భారతి,డాక్టర్ సుప్రియ ల సహకారముతో 89మంది ద్వితీయ సంవత్సరం బిఏ,బికాం,బిఎస్సీ చవుచున్న విద్యార్థిని,విద్యార్థులకు మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి మరియు 15 మంది గ్రామస్థులకు రాపిడ్ కోవిడ్ పరీక్షలు నిర్వహించారు.రాపిడ్ పరీక్షలు నిర్వహించిన వీరందరికీ నెగిటివ్ వచ్చినట్లు వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ తెలియజేసారని ప్రిన్సిపల్ రామ్మోహన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పి.యన్.యస్.మూర్తి,ఏయన్ఎమ్ పార్వతి మరియు ఆశావర్కర్లు,పారిశుధ్య కార్మికులు, ఎన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఆర్.వెంకట రమణ,వై.అప్పారావు మరియు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డొంకినవలస మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలించిన
## ఐటీడీఏ పీఓ డాక్టర్ వెంకటేశ్వర్



పాడేరు : హుకుంపేట మండలంలో ని గన్నేరుపుట్టు పంచాయితి డొంకిన వలస లో రూ 3.50 లక్షల వ్యయం తో (గిరిగంగా)పేరుతో స్వచ్ఛమైన త్రాగునీరు కోసం మినరల్ ప్లాంటు పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగింది.ఈ పనులు పూర్తిస్థాయిలో జరడం తో ఐటీడీఏ పీఓ డాక్టర్ వెంకటేశ్వర్ డొంకిన వలస గ్రామాన్ని సందర్శించి మినరల్ వాటర్ ప్లాంట్ పని తీరును కన్సల్టెంట్ సత్యనారాయణని అడిగి తెలుసుకున్నారు. కాల్షియం, మెగ్నీషియం, కోల్ తో కలిసిన మినరల్స్ కలిసిన నీళ్లు, ప్రత్యేక ప్లాంట్ లోకి వచ్చి,ఆపై యూ వి(అల్ట్రా వైలెట్)ట్రీ టెడ్ చేసి స్వచ్ఛమైన మినరల్ వాటర్ గా మారుతుందని,ప్రస్తుతం వాటర్ లో టీడీఎస్ లెవెల్స్ 33 శాతంగా ఉందని,కొద్ది రోజుల్లోనే మెగ్నీషియం, కాల్షియం, కోల్ కరిగి 100 నుండి 120 మధ్య టీడీఎస్ పాయింట్స్ కు పెరిగి ఆరోగ్య కరమైన మినరల్ వాటర్ వస్తుందని సత్య నారాయణ తెలిపారు.డొంకినవలస గ్రామంలో గతంలో స్వచ్ఛమైన త్రాగునీళ్లు లేకా గ్రామానికి చెందిన 26 మంది అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు,గ్రామానికి చెందిన యువకుడు సుడిపల్లి వెంకరరావు(32)మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే,గామస్థులు సీపీఎం పార్టీ ఉద్యమం తో స్పందించిన ఐటీడీఏ పీఓ మినరల్ వాటర్ ప్లాంట్ గ్రాంట్ చేశారు.ఈ కార్యక్రమంలో గన్నేరుపుట్టు మాజీ సర్పంచ్ సుడిపల్లి లక్ష్మీ ప్రమీల,సూపర్ సర్పంచ్ సుడిపల్లి కొండలరావు, సీపీఎం నాయకులు పీబీ బాలాజీ,చిట్టిబాబు,రాము అల్లూరి యూత్ నాయకులు నాగేశ్వరరావు, వంశీ, దేముడు, మల్లన్న, అప్పన్న, రాజనాయుడు, శంకర్, థమన్, మహేష్,డి. మల్లుదొర, ఈశ్వర్‌రావు, మహిళలు అచ్చులమ్మ, చంద్రమ్మ, శ్యామల,దేవి,కొండమ్మ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ప్రధాన కూడలిలో ట్రాఫిక్ జామ్
## రెండు గంటలు వాహన చోదకులు ఇక్కట్లు...




పాడేరు : విశాఖ, ఏజెన్సీ ,పాడేరు డివిజన్ కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ లేక పోవడంతో సుదూరప్రాంతాల నుండి వచ్చే వారు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రధాన రహదారిలో ఇరువైపులా వాహనాలు నిలుపుదల చేయడం, సమయం సందర్భం లేకుండా ఇష్టానుసారంగా సిమెంట్ లారీలు నడి రోడ్డు లో నిలుపుదల చేయడంతో వాహనచోదకులతో పాటుగా పాదచారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. పాడేరులో వర్తక వాణిజ్యపరంగా దుకాణ సము దాయాలు రహదారి మీదకు వస్తున్నా పట్టించుకునే నాధుడే కరువవ్వడంతో ఎక్కడ బడితే అక్కడ వాహనాలు నిలుపుదల చేస్తు న్నారు. తాజాగా సిమెంట్ లోడుతో వచ్చిన లారీ డిగ్రీ కళాశాల రహదారి మలుపు తీసుకుంటూ ప్రదహన రహదారికి అడ్డంగా నిలిచిపోయింది. దీనితో రెండు గంటలు పాటు ప్రయాణికులు ఇక్కట్లకు గురయిన పరిస్థితి జిల్లా ఉన్నతాధి కారులకు సమాచారం అందించడం తో హుటాహుటిన పాడేరు ఎస్ ఐ శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకొని గంట సమయం ఉండి ట్రాఫిక్ నియంత్రించి వాహన చోదకుల ఇక్కట్లకు తెరదించారు.పర్యాటకంగా అభివృద్ధి చెందు తున్న పాడేరులో ట్రాఫిక్ ఆంక్షలపై పోలీసులు ఇప్పటికైనా దృష్టి సారించాలని సామాన్యుల నుండి మేధావుల వరకూ కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాడేరు పట్నం లో ట్రాఫిక్, నియం త్రణ, పండుగ సమయం కావడంతో వ్యాపార సముదాయాలను రోడ్డు పైకి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వాలంటీర్ల ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు



కొయ్యూరు : మండల కేంద్రంలో వాలంటీర్లు ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను జిల్లా పరిషత్ అతిథి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో లేని సంక్షేమ పథకాలను జగనన్న ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సచివాలయాలు ఏర్పాటు చేసి వాలంటీర్లను నియమించి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా చేయడమే జగనన్న ముఖ్య ఉద్దేశం అన్నారు. వైసిపి నేత బడుగు రమేష్ మాట్లాడుతూ...

గిరిజన ప్రాంతంలో తాగునీరు రోడ్లు కొండ పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత వైయస్సార్ పార్టీకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాల పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు కళకళలాడు తున్నాయన్నారు. వాలంటీర్ల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వారంటీల పేరుతో ఉపాధి కల్పించారన్నారు. కాబట్టి ప్రతి వాలంటరీ విధిగా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరవేసే విధంగా వాలంటీర్లు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి వారానూకరాజు, గోకిరి చిన్నారావు, కొప్పు రాజులమ్మ, రమేష్, గాడి సత్తిబాబు, నర్సికిరణ్ పాల్గొన్నారు. అలాగే మండలంలో పలు పంచాయతీ సచివాలయాల్లో జగనన్న పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.



## చోడపల్లి - రామన్నపాలెం
# రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

అచ్యుతాపురం : చోడపల్లి - రామన్నపాలెం అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని రెండు గ్రామాల ప్రజలతో పాటు పలువురు కోరుతున్నారు. చోడపల్లి - రామన్నపాలెం గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికి అసంపూర్తిగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం వలన కొంత ట్రాపిక్ సమస్య లేకుండా ఉంటుందంటున్నారు . ఇప్పటికైన అదికారులు, పాలకులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న గ్రావెల్ కుప్పలను చదును చేసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

# పందిర పండ్లు పంటల పై రైతులకు అవగాహన



దేవరాపల్లి : పందిర పండ్లు పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని మామిడిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు. డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం అనుబంధం ఎంఎస్ ఉద్యాన కళాశాల రావేప్ విద్యార్థిని జి హరి సాయి ప్రవళిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీరకాయ ఇతర పందిర తీగలతో తరచూ వచ్చే పండు ఈగల నివారణపై రైతులకు అవగాహన కల్పించి, వాటి అనుభవం చిత్ర పటం ద్వారా రైతులకు వివరించారు. పండు ఈ గల నివారణకై పండు ఫ్లై ఉచ్చులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఉచ్చులు ను తేలికగా తయారు చేసే విధానం వలన రైతులకు పురుగుల మందు కర్చు తగ్గుతుంది అన్నారు.

అంతేకాకుండా దిగుబడి బాగా పెరుగుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ సిబ్బంది, మండల వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు కర్రీ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బొట్టు సన్యాశిరావు సేవలు మరవలేనివి
## 77వ కార్పొరేటర్ అభ్యర్థి బొట్టు మృతి తీరని లోటు : ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్



పరవాడ : జివిఎమ్‌సి వైసీపీ 77వకార్పోరేటర్ అభ్యర్థి క్రీ"శే" బొట్టు సన్యాశిరావు మృతి తీరునిలోటు అని స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ తెలిపారు. అదివారము జరిగిన సంతాపనసభ కార్యక్రమంలో అయన పాల్గోనీ మాట్లడుతూ బొట్టుసన్యాశిరావుని అన్నయ్యఅని పిలిచేవాడుని అని అన్నయ్యకి నాకు మంచిసంభందము ఉందిఅని అన్నారు.అయన మన మద్య లేకపోవుడము 77వ వార్డు ప్రజలుకు తీరనీ లోటుఅని అన్నారు. అయన పవిత్ర అత్మకుశాంతి చేకూరాలి అని కోరు కుంటూ అయన కుటుంబానికి తన ప్రగాడ సానుభూతి తెలియపరిచారు. అకుటుంబానికిఅండగా ఉంటామనీ భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్ నాథ్,గాజువాకశాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి, పోలీసు అధికారులు, నియోజక వర్గంలోనాయకులు

సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా

# రెండోరోజు రక్తదాన శిబిరాలు



మద్దిలపాలెం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని 2వ రోజు వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ నాయకులు అక్కరమని వెంకట రావు , ద్రోణంరాజు శ్రీ వత్స ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేచించి వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ నాయకులు అక్కరమాని వెంకటరావు ,ద్రోణంరాజు శ్రీ వత్స మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రక్త దాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, రక్తం ఎంతో మందికి ప్రాణం ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేచించి వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా రెండవ రోజు రక్త దానం చేసినట్లు వారం రోజులపాటు సేవా కార్యక్రమాలు చెపట్టాన్నునట్లు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విద్యార్థిలోకం అంత అండగా ఉంటుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట కార్యదర్సులు కాగితలా ధీరజ్, బి మోహన్, విద్యార్థి నాయకులు క్రాంతి కిరణ్, సాయికృష్ణ, గొంప సురేష్, నమ్మి భరత్, నిషేక్, నవీన్ దాస్, మాధవ్ రెడ్డి,రాజకుమార్ నవీన్ దాస్, శివ, రవి, విజయ్ మరియు అధిక సంఖ్యలో విద్యార్డులు పాల్గొన్నారు.

### అమ్మఒడి పథకం పై కోత వద్దంటూ పాడేరు ఐటిడిఎ (ప్రాజెక్టు) అధికారి వినతి పత్రం



పాడేరు : అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ బొమ్మ కు పాలాభిషేకం చేశారు. తర్వాత అమ్మ ఒడి పథకం అందరికీ అందేలా చూడాలని నినాదాలు చేశారు. అక్కడే రాస్తారోకాలు చేశారు. మరియు నడుచుకుంటూ వెళ్లి ఎన్టీఆర్ బొమ్మ కు పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అమ్మ ఒడి పథకాన్ని అర్హులైన ప్రతి యొక్క విద్యార్థికి అమలు అయ్యేలా చూడాలని అలాగే సాంకేతిక కారణాల చూపి కోత విధించడం దుర్మార్గమని మరియు విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చిందని అనర్హులుగా ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

సచివాలయం. వ్యవస్థను వాలంటరీ వ్యవస్థను గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం సాంకేతిక సమస్యలు సరిచేసి అందరికీ అమ్మ ఒడి పథకం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు లేదంటే రాష్ట్రమంతటా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో (సెక్రటరీ) పూజ రాణి, రమేష్ నాయుడు, శ్యామ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ట్రస్ట్ వితరణ



విశాఖపట్నం: ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఫస్ట్ ఆధ్వర్యంలో ప్రేమ సమాజం లో ఉన్న పుట్టు రోగులకు అందజేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దివంగత ద్రోణంరాజు శ్రీనివాస్ కుమారుడు.. ద్రోణంరాజు శ్రీవాస్తవ్ హాజరై పంపిణీ చేశారు. కార్యక్రమంలో మౌలానా అబుల్ కలాం ట్రస్ట్ చైర్మన్ ఖాజా ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కె కె రాజు




మద్దిలపాలెం : మంగళవారం జరిగిన వైస్సార్ కప్ లో ఉత్తర నియోజకవర్గ సంబంధించిన జట్టు లో 54వ వార్డ్ ఎస్ పీ ఏం టీమ్ మీద 49వ వార్డ్ డైనమిక్ ఫిట్నెస్ టీమ్ గెలుపొందింది 53వ వార్డు మర్రిపాలెం లెవెన్స్ మీద 48వ వార్డు ఆనంద్ లెవెన్స్ టీం గెలిచినది.ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొని ఇరు జట్లకు మెమోంటో లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆళ్ల శివగణేష్, చల్లా ఈశ్వరరావు, అల్లు శంకర రావు, నీలి రవి , నంబాల రాజేష్, ఇషాక్ సింకా,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలను అదనపు కమిషనర్ ఆకస్మిక తనిఖీ



విశాఖపట్నం : జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు రెండవ జోన్ పరిధిలోని 11వ వార్డులో గల నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పాఠశాలలో జరుగుచున్న నాడు - నేడు పనుల పురోగతిని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయుటకు గాను సంబందిత అధికారులతో ప్రతీ రోజా చర్చించాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత వాతావరణం గమనించి శానిటరీ ఇన్ స్పెక్టరు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పాఠశాలలో ప్రతీ రోజా శుభ్రం చేయాలని శానిటరీ ఇన్ స్పెక్టరు, ప్రధానోపాధ్యాయుని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన క్రమం తప్పకుండా పాటించాలని అప్పుడే విద్యార్థులు క్రమశిక్షణతో పాఠశాలలో మెలుగుతారని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులను ప్రశ్నిస్తూ ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలుపై అవగాహన గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని పరీక్షలలో ఉన్నత ర్యాంకు సాధించి తల్లిదండ్రులకు, జివిఎంసికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థినీ విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, 11వ వార్డు శానిటరీ ఇన్ స్పెక్టరు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



భీమునిపట్నం: స్థానిక ఎగువ పేట లో గనగళ్ల సత్యవతి పెంకుటిల్లు తెల్లవారుజాము సమయంలో షార్ట్ సర్క్యూట్ అయి కాలిపోవడం.

షార్ట్ సర్క్యూట్ అయిన తరువాత గ్యాస్ సిలిండర్ కూడా పేలడంతో పెద్ద పెద్ద మంటలు రావటం తో స్థానికులు పీపుల్ పవర్ సభ్యులు మంటలను అదుపు జేశారు ఇందులో సుమారుగా 3 లక్షలు రూపాయలు విలువగల ఆస్తి నష్టం జరిగింది.

ఇందులో వై సి పి నాయుకులు అల్లిపిల్లి నరసింగరావు తదితరులు బా ది తులను పరామర్శించి అది కారులకు సమాచారం అంద జేశారు. అనంతరం పీపుల్ పవర్ సభ్య లు ఎన్.భాస్కర్ బాదితులకు నిత్యావసర సరుకులు అందజేశారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

భీమునిపట్నం : భీమిలీ సబ్ డివిజన్ డి ఈ పి. శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు పాత బ్రేకర్లు స్థానం లో కొత్త బ్రేకర్లు భీమిలీ టౌన్ ఫిడర్ పై అమర్చుటకు కింది ప్రాంతాలలో ఈ రో జు

రాయిప్పాలెం ,కుమ్మరి పాలెం ,బ్యాంక్ కాలనీ. చిన్నబజార్ , గొల్లలపాలెం, రేఖవాని పాలెం, కితిన్ పేట, మూల కుద్దు, మరడ పాలెం గ్రామాల్లో ఉదయం9 గంటల నుండి 3 వరకు పరిసర ప్రాంతాలలో అంతరాయం కలుగుతుందని తెలియజేశారు.

## దివాస్ ఘటనపై నిజనిర్ధారణ కమిటీ పరిశీలించవలసిన అంశాలపై సమీక్షా సమావేశం



పెద్దాపురం : కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయం నందు మంగళవారం కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన రేపు నిర్వహించే దివాస్ ఘటనపై నిజనిర్ధారణ కమిటీ పరిశీలించవలసిన అంశాలపై చర్చించడం జరిగింది. ఇటీవల తొండంగి మండలం లో దివిస్ మరియు ఫార్మా పరిశ్రమకు వ్యతిరేకంగా రైతులు, ప్రజలు, మత్స్యకారులు చేపట్టిన ఉద్యమం పై పోలీసులు వారి ఉక్కుపాదం మోపి రైతులపై అన్యాయంగా కేసులు పెట్టడం జరిగింది. కాబట్టి, అక్కడ జరగనున్న పరిస్థితిల పైన అధ్యాయనం చేయడానికి తెదేపా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టీడీపీ నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ నందు సభ్యులుగా బండారు సత్యనారాయణమూర్తి, శ్రీ జ్యోతుల నవీన్ కుమార్, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వర్మ, పిల్లి సత్యనారాయణ మూర్తి, వనమూడి కొండబాబు, యనమల కృష్ణుడు, వరపుల రాజాని నియమించడం జరిగింది. సమావేశానంతరం జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వార్కి రేపు నిజనిర్ధారణ కమిటీ చేపట్టే పర్యటన గురించి ముందస్తుగా లేఖ ద్వారా తెలియజేయటమైనది.

## కొవిడ్-19లోనూ భారతదేశంలో ఎస్ఎంబీ వ్యాపారాలు విజయవంతం

### అమెజాన్ ఎస్ఎంబీ ఇంపాక్ట్ రిపోర్టులో వెల్లడి

విశాఖపట్నం : అమెజాన్ ఇండియా వారు చిన్న తరహా, మధ్యస్థ తరహా వ్యాపారాలు (ఎస్ఎంబీ) ఇంపాక్ట్ రిపోర్టుని వెలువరించారు. దీనిలో భారత దేశంలో విక్రేతలు, డెలివరీ లాజిస్టిక్ భాగస్వాములు, ఇతర వ్యాపారాలు, వ్యవస్థలు, డెవలపర్లు, కంటెంట్ క్రియేటర్లు, రచయితలు కలిపి 10 లక్షలకి పైగా ఎస్ఎంబీలని అమెజాన్ ఎలా లాభపరుస్తుందో తెలిపారు. భారత దేశంలో అమెజాన్లో 10 లక్షలకి పైగా చిన్న తరహా వ్యాపారాలు కలవడం అనేది చాలా ఆనంద దాయకమన్నారు.

## దివిస్ పోరాటంలో అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి : సిఐటియు డిమాండ్




కాట్రేనికోన : తూర్పు గోదావరి జిల్లా తొండంగి మండలం తాటిపాక గ్రామంలో దివిస్ ఫార్మా నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడుతున్న గ్రామ ప్రజలను, రైతులను, వారికి అండగా నిలబడిన కార్మిక సంఘం నాయకులను అరెస్టును ఖండిస్తూ నిరసన తెలియజేశారు. అనంతరం కాట్రేనికోన మండలంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద సీఐటీయూ అద్వార్యం ధర్నా చేసి వినతపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తొండంగి మండలం దివిస్ ఫార్మా కంపెనీ కట్టడానికి ప్రయత్నం చేస్తుంటే 14 గ్రామ ప్రజలు,యచరిస్ లో పనిచేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమం చేసినప్పుడు అప్పుడు ప్రభుత్వం వీరమి%శీ% చుకుందని అన్నారు. ఆ టైంలో అపోజిట్ పార్టీ లో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి గారు పోరాటం చేస్తున్న ప్రజల వద్దకు వచ్చి వైయస్సార్ సిపి పార్టీ అధికారంలోకి వస్తే దివిస్ ఫార్మా కంపెనీ పట్టకుండా చూస్తానని హామీ ఇచ్చారు . ఇచ్చిన హామీని మర్చిపోయి యధాస్థానంలో దివిస్ ఫార్మా ని పట్టణానికి ప్రయత్నం చేయడం చాలా దారుణం అని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట మీద వైయస్సార్ సిపి పార్టీ నిలబెట్టుకోవాలని అన్నారు. అక్రమ కేసులు ఎత్తి వేయాలి , అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి, దివిస్ ఫార్మా కంపెనీ ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి విత్తనాల రాంబాబు, బొంతు పార్వతి, విగ్నేశ్వరరావు కొడమంచిలి శ్రీను, మచ్చా నాగేంద్రబాబు, బడేటి గణేష్, బడుగు భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్యవతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేసిన గంటా నూకరాజు



భీమునిపట్నం: స్థానిక ఎగువపేటలో మంగళవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ కారణంగా గనగళ్ల సత్యవతి అనే మత్స్యకారుల మహిళ తన కుటుంబంతో నివాసం ఉంటున్న పెంకుటిల్లు దగ్ధమైన ఘటనలో 3 లక్షలు రూపాయలు విలువగల ఆస్తి నష్టం జరిగింది.విషయం తెలుసుకున్న టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులతో కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తాత్కాలిక ఉపశమనం కోసం రెండు బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు ఇచ్చిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ గనగళ్ల సత్యవతి నివాసం ఉంటున్న పెంకుటిల్లు తెల్లవారుజాము సమయంలో షార్ట్ సర్క్యూట్ అయి కాలిపోవడం చాలా బాధ కరమని

షార్ట్ సర్క్యూట్ అయిన తరువాత గ్యాస్ సిలిండర్ కూడా పేలడంతో పెద్ద పెద్ద మంటలు రావడం జరిగిందని అన్నారు. అగ్నిప్రమాదంలో సుమారుగా 3 లక్షలు రూపాయలు విలువగల ఆస్తి నష్టం జరగడం చాలా బాధగా ఉందని అన్నారు.అధికారులు ,మంత్రి అవంతీ శ్రీనివాసరావు స్పందించి వీరికి హౌసింగ్ స్కీం ద్వారా ఇల్లును మంజూరు చేయాలని, జరిగిన నష్టానికి నష్ట పరిహారం ఇప్పించాలని, అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాసుపల్లి గరగయ్య, నాయకులు పైడిపల్లి ఎల్లయ్యమ్మ, పైడిపల్లి నర్సింగరావు, వాసుపల్లి వంశీ, మట్టా దాసు, పుక్కళ్ళ అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.మాకవరంలో ఉచిత పశువైద్య శిబిరం

కొయ్యూరు : కొయ్యూరు మండలం ఎం.మాకవరం గ్రామంలో రాంకీ పౌండేషన్ నాబార్డు వారి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఇంజక్షన్‌లు, మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 300పైగా పశువులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంకీ పౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ పి.హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## తోడు, స్వానిధి పథకాల ఋణ మంజూరు పూర్తి చేయండి

### - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న తోడు, జగనన్న స్వానిధి పథకాల క్రింద లబ్ధిదారులకు ఋణ మంజూరు ఇచ్చిన టార్గెట్ మేరకు పూర్తి చేయాలని బ్యాంకు అధికారులకు జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన కోరారు. మంగళవారం, జివిఎంసి పి.డి.(యు.సి.డి.) వై. శ్రీనివాసరావుతో కలసి కమిషనర్ కంచరపాలెం ప్రాంతాలలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు బ్రాంచీలను సందర్శించి ఈ పథకం క్రింద సమర్పించిన దరఖాస్తు దారులకు టార్గెట్ మేరకు ఋణాల మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుండటాన్ని గుర్తించి సంబంధిత బ్రాంచి మేనేజర్లుకు తన అసంతృప్తిని వ్యక్తం చేసారు. ప్రతిష్టాత్మకమైనటువంటి పథకాలు క్రింద ఋణ మంజూరులో అలసత్వం ఉపేక్షించబోమని జివిఎంసి డిపాజిట్లు ఆ బ్యాంకుల వద్ద ముగించడానికి కూడా వెనకాడబోమని కమిషనర్ హెచ్చరించారు.

ఆయా బ్యాంకుల ఉన్నతాధి కారులతో మాట్లాడుతూ రెండు రోజులలో పథకాల క్రింద సమర్పించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఋణాలు మంజూరు చేసే విధంగా తగు సూచనలు బ్రాంచ్ మేనేజర్లుకు అందించ వలసినదిగా కోరారు. ఎక్కువగా దరఖాస్తులు పెండింగ్ ఉన్న బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లతో ఏ.పి.డి.లు సంప్రదించి ఇచ్చిన టార్గెట్ ప్రకారంగా ఋణ మంజూరు ఆయా బ్యాంకులు చేసే విధంగా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని పి.డి. (యు.సి.డి.) వై. శ్రీనివాసరావు కు సూచించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి పి.డి.(యు.సి.డి.) వై. శ్రీనివాసరావు, నాల్గవ జోనల్ కమిషనర్ పి. సింహాచలం, కమ్యునిటీ ఆర్గనైజర్లు, వార్డు సంక్షేమ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో తుపాకుల కలకలం

### విక్రయిస్తున్న ముఠా అరెస్టు



విశాఖపట్నం : జిల్లాలో తుపాకుల అమ్మకాలు కలకలం రేపాయి. దిల్లీ, హరియాణా, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన గ్యాంగ్‌స్టర్ల నుంచి అనకాపల్లి, గాజువాక వాసులు తుపాకులు కొన్నట్లు పోలీసులు గుర్తించారు. విచారణ చేపట్టి తుపాకులు సరఫరా చేస్తున్న దిల్లీ గ్యాంగ్‌స్టర్ అభిషేక్ భరద్వాజ్‌ను అరెస్టు చేశారు. ఉత్తరాఖండ్, హరియాణా రాష్ట్రాలకు చెందిన సమ్రాట్ దాలి, బంటీ చాట్‌ను పోలీసులు ఇవాళ అదుపులోకి తీసుకున్నారు. నిందితులను పోలీసులు అనకాపల్లి తీసుకొచ్చి విచారణ చేస్తున్నారు. అయితే విశాఖ జిల్లాలో తుపాకులు ఎవరికి విక్రయించారనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

విశాఖ జిల్లా అనకాపల్లిలో గత నెల 27న లోకనాథం అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి ఇంట్లో రెండు తుపాకులు, 18 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. లోకనాథానికి దిల్లీకి చెందిన భరద్వాజ్ తుపాకులు సరఫరా చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఇతడు బిహార్ నుంచి తుపాకులు తీసుకొచ్చి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గాజువాక న్యూపోర్ట్ కాలనీకి చెందిన చుక్కా బాలగంగాధర్ అలియాస్ రాజు భాయ్ వీళ్ల వద్ద తుపాకీ కొని మల్కాపూర్‌లోని ఓ వ్యాపారిని రూ.6 లక్షలు ఇవ్వాలని బెదిరించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు తాజాగా ఈ ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.

### కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులైన

## ప్రతిఒక్కరికీ ఇళ్ల పట్టాల పంపిణీ

### - సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కెకె రాజు



సీతమ్మధార : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 25 న సుమారు 27 లక్షల 60 వేల మహిళామతల్లుల పేరిట పట్టాలు ఇచ్చే కార్యక్రమం దాంతోపాటు 15 లక్షల ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నారు.

ఈ నేపద్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి, మన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ దేశ చరిత్ర లో ఎక్కడా లేని విధంగా మంచి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి చెందుతున్నారు. కులం, మతం, పార్టీ భేదం లేకుండా అందరికీ సొంతిల్లు కలిగి ఉండాలనే లక్ష్యం తో ఈ నెల 25 ఇళ్ల పట్టాలు చేసే బహుత్తర కార్యక్రమం మన ముఖ్యమంత్రి జగన్ చేపడుతున్న సందర్భంగా మంగళవారం పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైనాను అరెస్టు చేసిన ముంబయి పోలీసులు

న్యూఢిల్లీ : టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు సురేశ్ రైనాను సోమవారం రాత్రి ముంబయి పోలీసులు అరెస్టు చేశారు. ముంబయి విమానాశ్రయం సమీపంలోని ఓ పబ్‌లో సింగర్ గురు రంధవతో పాటు రైనాను అరెస్టు చేశామని స్థానిక పోలీసులు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా పబ్ నిర్వహించడంతో పాటు కరోనా నియమాలు పాటించకుండా వ్యవహరించి నందుకు దాడులు చేశామని, ఆ సమయంలో రైనాతో పాటు 34 మందిని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. స్టేషన్‌కు తరలించాక వారిని బెయిల్‌పై విడుదల చేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా, రైనా ఈ ఏడాది ఆగస్టు 15న అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తన మిత్రుడు, మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ ప్రకటించిన అరగంటలోనే ఈ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాట్స్‌మన్ సైతం తన నిర్ణయాన్ని వెల్లడించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. ఆపై యూఏఈలో జరిగిన ఐపీఎల్ 13వ సీజన్‌లోనూ అతడు ఆడలేదు. తొలుత ఈ సీజన్‌లో ఆడేందుకు అక్కడికి వెళ్లినా తర్వాత వ్యక్తిగత కారణాలతో తప్పుకున్నాడు.

చెన్నై తరపున ఆడుతున్న రైనా ఈ మెగా టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా కొనసాగుతున్నాడు. బెంగళూరు కెప్టెన్ విరాట్ కోహ్లీ 5,878 పరుగులతో అగ్రస్థానంలో నిలవగా.. రైనా 5,368 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు.

## ఐపీఎల్ తరహాలో విశాఖలో వైఎస్ఆర్‌సీపీ క్రికెట్

### - ఏ.యూ ఇంజినీరింగ్ గ్రౌండ్లో జరుగుతున్న వైస్సార్సీపీ కప్ ప్లేయర్స్‌తో వంశీకృష్ణ

ఆంధ్రా యూనివర్సిటీ: ఇంజినీరింగ్ గ్రౌండ్ లో జరుగుతున్న వైస్సార్సీపీ కప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. తమిళ్ స్టేట్ ఫ్రెండ్ వర్సెస్ ఆంధ్రా యూనివర్సిటీ స్టాఫ్ మధ్య జరిగిన మ్యాచ్ లో ప్లేయర్స్ ను పరిచయం అనంతరం కాసేపు ప్లేయర్స్ తో ఆటలో పాల్గొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి బీర్త్ సెలెబ్రేషన్స్ లో భాగంగా రాజ్యసభ సభ్యులు , వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి విశాఖలో యువతను ప్రోత్సహించి, యువకులు క్రీడలు వైపు మక్కువ చూపించాలనే సదుద్దేశంతో మంచి అవకాశాలు కల్పించారని అన్నారు.

మినీ ఐపీఎల్ వలె విశాఖలో క్రీడాకారులు తో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. కార్యక్రమంలో ప్లేయర్స్, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ కప్ మ్యాచ్ ను ప్రారంభించిన కెకె రాజు

సీతమ్మధార : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న వైస్సార్ కప్ క్రికెట్ మ్యాచ్ ఉత్తర నియోజకవర్గం నకు సంబంధించిన టీమ్ లు ఆంధ్రా యూనివర్సిటి ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్లో జరుగుతుంది. ఈ నేపథ్యంలో మొదటి మ్యాచ్ మంగళవారం ఘనంగా ప్రారంభం అయింది. ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొని టాస్ వేసి క్రీడాకారులకు అభినందనలు తెలిపి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల వార్డు అభ్యర్థులు కటారి అనిల్ కుమార్ రాజు, కె. సతీష్, సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతి, మరియు షేక్ జుబైర్, నీలీరవి, బి. గోవింద్, రాజేష్, వాసు, రవి, తదితరులు పాల్గొన్నారు







*ఈనెల 25 శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మురళి నగర్ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఏర్పాట్లను పర్యవేక్షించిన డానికి ఆలయ ముఖ్య కార్యదర్శి బండారు ప్రసాద్ ఆధ్వర్యంలో వెస్ట్ ఏసిపి శ్రీపాద రావు ఆలయ ఏర్పాట్లను, భక్తుల క్యూలైన్ల కొరకు ఏర్పాట్లను, అలాగే ఉత్తరద్వార దర్శనం కొరకు వృద్ధులను పిల్లలను రావద్దని కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు ధరించి దర్శనానికి రావాలని ఈ కార్యక్రమంలో కంచరపాలెం సీఐ కృష్ణారావు, ట్రాఫిక్ సీఐ కృష్ణ, ఎస్ఐలు పాల్గొన్నారు.*

# కోక్ ఓవెన్ బేటరీ-5 ప్రారంభం

## విశాఖ ఉక్కులో చిరస్మరణీయమైన ఉద్ఘాటన

## ఆర్ఐఎన్ఎల్ సీఎండీ రథ్



గాజువాక: విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో కోక్ ఓవెన్ బేటరీనెం.5 ను ఆర్.ఐ.ఎన్.ఎల్ సి ఎం డి పి.కె.రథ్ మొదటి కోక్ పుషింగ్ తో, మెకాన్ సి ఎం డి అతుల్ భట్ సమక్షం లో ప్రారంభించారు. ఈ కోక్ ఓవెన్ బేటరీ-5 ప్రాజెక్ట్ మొత్తం రూ. 2500 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన ఈ ప్రాజెక్ట్ కు ప్రధాన సలహాదారులుగా మెకాన్ సంస్థ వ్యవహరించింది. మెస్సెర్స్ బి ఇ సి కన్సార్టియం, మెస్సెర్స్ టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ లు ప్రధాన కాంట్రాక్టర్లు. విశాఖ ఉక్కు ఉద్యోగ పరివారం యొక్క అవిశ్రాంత ప్రయత్నాలతో, ప్రాజెక్ట్స్ విభాగం వారి నేతృత్వంలో ఈ బేటరీ 21 డిసెంబర్ 2020, సోమవారం నాడు కోల్ తో మొట్టమొదటిసారిగా చార్జ్ చేయబడింది. మొత్తం 67 ఓవెన్లు 24 గంటల లోపే చార్జ్ చేయ బడ్డాయి. ఇదొక వినూత్న ప్రత్యేక విజయమని, మొట్టమొదటి పుషింగు 22 డిసెంబర్ 2020 నాడు పూర్తవతూ, కోక్ ఓవెన్ బేటరీ-5 ప్రారంభసూచికగా నిలిచిందని, విశాఖ ఉక్కు చరిత్రలో ఒక ప్రాధాన్యమైన ఘటనగా నమోదు అయిందని ఉక్కు సి ఎం డి పి కె రథ్ పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ఆర్ ఐ ఎన్ ఎల్, మెకాన్ డైరెక్టర్లు, సీనియర్ అధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు,ఉద్యోగులు హాజరయ్యారు.

## రక్షణ దళాలతో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంఓయూ-బరోడా మిలటరీ శాలరీ ప్యాకేజ్

విశాఖపట్నం : బ్యాంక్ ఆఫ్ బరోడా ఇండియన్ నేవీ, కోస్ట్ గాలతో ఎంఓయూ చేసుకుంది. దీనిలో భాగంగా ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను బ్యాంక్ ఆఫ్ బరోడా మిలటరీ శాలరీ ప్యాకేజీలో అందించనుంది. రక్షణ రంగానికి చెందిన నాలుగు శాఖలతో ఈ ఒప్పందం కుర్చుకోవడం జరిగింది. కేంద్ర రక్షణ దళాలకు సైతం ఇదే విధమైన ప్రత్యేక ప్యాకేజీని బ్యాంక్ ఆఫ్ బరోడా అందించడం జరుగుతోంది. బరోడా మిలటరీ శాలరీ ప్యాకేజీ, రక్షణ రంగ ఉద్యోగులకు, పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులకు వర్తిస్తుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 8200కు పైగా బ్యాంకులలో ఈ సేవలు వీరికి అందిస్తారు. దీనిలో భాగంగా ఉచిత అక్సిడెంట్ ఇన్సూరెన్స్, శాస్వత అంగవైకల్యం, పాక్షిక అంగ వైకల్యం,ఎయిర్ ఏక్సిడెంట్ ఇన్సూరెన్స్ వంటివి అందిస్తుంది. విధుల్లో ఉన్న ఉద్యోగి మరణిస్తే బాలికల వివాహానికి ఉపయుక్తంగా, ఉ న్నత విద్యను పొందే విధంగా కవరేజీ కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య సింఘ్ ఖచి మాట్లాడుతూ బ్యాంక్ దేశ రక్షణ దళాలతో అవగాహన ఒప్పందం చేసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అత్యుత్తమ బ్యాంకింగ్ సేవలను ఉద్యోగులకు అందించడం సాధ్యపడు తుందన్నారు.

బ్యాకింగ్ రంగలో అత్యుత్తమమైన సేవలతో ఈ ప్యాకేజీని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఎంఓయూ పై బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య సింగ్ ఖచి ఇండియన్ ఆర్మీనుంచి లెఫ్టనెంట్ జనరల్ రవీన్ ఖోస్లాలు సంతకాలు చేశారు. కార్యక్రమంలో అబ్జెంట్ జర్నల్ హర్ష గుప్త, ఇండియన్ కోస్ట్ గార్డ్ నుంచి డిప్యూటి ఇనస్పెక్టర్ జనరల్ డి.ఎస్ సైని తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com